నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 25, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు







# నృసింహుని సన్నిధిలో గవర్నర్




2లో...

## ఘనంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త: తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కనులవిందుగా కొనసాగుతున్నాయి. బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలలో శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేకంగా వివిధ అవతారాలలో అలంకార సేవలో ఉదయం, సాయంత్రం సేవపై ఊరేగిస్తున్నారు. 4వ రోజు

# రాయితీపై మహిళా సంఘాలకు సౌర యూనిట్లు



నడిగూడెం, ప్రభాతవార్త : గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్త్రీ నిధి నుండి రుణ సౌకర్యం కల్పించి ఇళ్లపై సోలార్ యూనిట్‌లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ మేరకు మహిళా సంఘాల సభ్యులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టిఎస్ రెడ్కో) సౌర విద్యుత్ యూనిట్‌లు మంజూరు చేస్తుంది. ఇందులో భాగంగానే ఇప్పటికే పలు ప్రాంతాలకు అవసరాలకనుగుణంగా సోలార్ యూనిట్లు కూడా మంజూరు చేసింది. యూనిట్ల మంజూరుకు టిఎస్ రెడ్కో పలు నియమ నిబంధనలు కూడా రూపొందించి వాటి ప్రకారం యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించింది.

2లో..

- స్త్రీ నిధి నుండి రుణాలు
- సామర్థ్యం మేరకు ఇళ్లపై పలకల ఏర్పాటు
- అవగాహన కల్పిస్తున్న అధికారులు

# శివలింగాన్నే మాయం చేసిన.. దుండగులు

దామరచర్ల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : రెండు గ్రామాలకు జలసిరులు పండించే చెరువు ఒడ్డున ప్రకృతి రమణీయత మధ్య భక్తుల ఆదరణకు నోచుకోనిప్రాచీన పురాతన శివాలయం అది... గతంలోనే కొందరు దుండగులు ఆ రమణీయ దేవాలయాన్ని గుప్తనిధుల ఆశ తో ధ్వంసం చేశారు. తిరిగి గురువారం అర్ధరాత్రి కొందరు దుండగులు ఏకంగా శివలింగాన్నే ఎత్తుకు పోయిన కలియుగ దురాగతం మండలకేంద్రమైన దామరచర్ల, బొత్తలపాలెం శివార్లలో భైరవాని చెరువు వద్ద ఉన్న పురాతన శివాలయంలో చోటు చేసుకుంది. క్రీస్తు శకం 1350 కాలంనాటిదిగా చెప్పబడుతున్న పురాతన శివాలయాన్ని కాకతీయులు, రెడ్డిరాజుల కాలంలో నిర్మించినట్లుగా చెపుతున్నారు.



2లో...



భైరవాని చెరువు ఒడ్డున నంది బోడు గుట్టగా పేర్కొనే ఆ ప్రాంతం గతంలో దట్టమైన అరణ్యంగా ఉండేది. అప్పట్లోనే కొందరు దుండగులు అందమైన ఆ దేవాలయాన్ని గుప్త నిధుల కోసం కొల్లగొట్టి విగ్రహాలను బయట పడవేసినట్లు పూర్వీకులు చెపుతూ ఉండేవారు. దాదాపు 10ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆ గుట్ట, మద్యలో ఉన్న ఆ విగ్రహాలు ప్రజల ఆదరణ లేకపోయినప్పటికీ అమరావతి

- గుప్త నిధుల కోసం మాయగాళ్ల దుశ్చర్య..?
- భూముల కోసం కబ్జారాయుళ్ల కుతంత్రమా ..?

# ఆదర్శానికి ఆమడ దూరంలో మోడల్ స్కూల్

## ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు
## పట్టించుకోని అధికారులు

మర్రిగూడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అన్ని రంగాల్లో మౌలిక సదుపాయాలు అందించాల్సిన సంబంధిత అధికారులు ఆమడ దూరంలోనే ఉంటూ విద్యార్థులకు సదుపాయాలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.



2లో...

ముఖ్యంగా తాగు నీటి సమస్య, మధ్యాహ్న భోజనం, మూత్రశాలల పరిశుభ్రత, మరుగుదొడ్ల పరిశుభ్రతలో అధికారులు విఫలమయ్యారు. సర్వే నెంబర్ 162లో సుమారు ఐదెకకాల



# దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

2లో...

- చింతలపాలెం పిఎస్‌లో 7 కేసులు నమోదు
- 13.5 లక్షల విలువగల ఆభరణాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు



2లో...

# గ్రామీణుల చెంతకు వైద్యసేవలు

## ఎంపి బడుగుల, ఎమ్మెల్యే చిరుమర్తి

రూ. 1.56కోట్లతో ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన

## మహిళా సంఘాలకు సౌర యూనిట్లు

(మొదటి పేజీ తరువాయి..)

రోజు రోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతుంది. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో విద్యుత్ కనెక్షన్లు కూడా పెరుగుతున్నాయి. విద్యుత్ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం కనెక్షన్‌లను మంజూరు చేస్తుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి విద్యుత్ కొనుగోలు చేసుకుని సరఫరా చేస్తున్న సంగతి తెలిసిందే. విద్యుత్ వినియోగం పెరిగిన నేపథ్యంలో సౌర విద్యుత్ సౌకర్యం కూడా కల్పించుకుంటున్నారు. సూర్యరశ్మి నుండి తయారయ్యే విద్యుత్ శక్తిని సౌర విద్యుత్‌గా పేర్కొంటారు. 1980లో వ్యాపార అవసరాలకు సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్‌ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ఖర్చు తగ్గడంతో లక్షల కొలది సౌర పలకలు విద్యుత్ గ్రిడ్‌లో భాగం కావడం మొదలైంది. సోలార్ ప్యానల్‌లోని ఫోటో వోల్టాయిక్ సెల్స్ వెలుతురును ఎలక్ట్రాన్లుగా రూపాంతరం చేస్తాయి. ఆ వెలుతురును ఫోటో వోల్టాయిక్ సెల్స్ ఎలక్ట్రాన్లుగా మార్చి తద్వారా విద్యుత్‌శక్తిగా రూపాంతరం చేస్తాయి. విద్యుత్ వినియోగం పెరుగుతుండడంతో ఒక వైపు విద్యుత్ కోతలు కూడా విధిస్తున్నారు. ఫలితంగా జనం ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే సోలార్ పవర్ యూనిట్స్‌ను ఏర్పాటు చేసుకుని విద్యుత్ సమస్యను నివారించుకుంటున్నారు. ఇళ్లల్లో వాడే ఎలక్ట్రిక్ పరికరాలకు అనుగుణంగా కిలో వాట్ కెపాసిటితో సోలార్ పవర్ యూనిట్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఒక కిలో వాట్ సోలార్ యూనిట్ ఐదు యూనిట్‌ల పవర్ జనరేట్ చేస్తుందని అంచనా. విద్యుత్ చార్జీలు పెరగడంతో పేద, మధ్య తరగతి వారు బిల్లులు చెల్లించడం భారంగా పరిణమించింది. సోలార్ యూనిట్స్ ఏర్పాటు చేసుకునే సోమత కొందరికి ఉండదు. మరికొందరి ఇళ్లపై అవసరమైన సామర్థ్యంతో కూడిన సౌర పలకలు ఏర్పాటు చేసుకుంటున్నారు. విద్యుత్ సమస్యను అధిగమిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం మహిళా సంఘాలకు సోలార్ యూనిట్‌ల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుంది. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్త్రీ నిధి నుండి రుణ సౌకర్యం కల్పించి ఇళ్లపై సోలార్ యూనిట్‌లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ మేరకు మహిళా సంఘాల సభ్యులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టిఎస్ రెడ్కో) సౌర విద్యుత్ యూనిట్‌లు మంజూరు చేస్తుంది. ఇందులో భాగంగానే ఇప్పటికే పలు ప్రాంతాలకు అవసరాలకనుగుణంగా సోలార్ యూనిట్లు కూడా మంజూరు చేసింది. యూనిట్ల మంజూరుకు టిఎస్ రెడ్కో పలు నియమ నిబంధనలు కూడా రూపొందించి వాటి ప్రకారం యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఆర్‌సిసి మిద్దె కలిగిన ఇళ్లు ఉండాలి. రెడ్కో సంస్థ నిర్ణయించిన నెలవారీగా వచ్చే ఇంటి విద్యుత్ బిల్లు ప్రకారం యూనిట్‌ను మంజూరు చేస్తారు. మహిళా సంఘాలకు రాయితీపై యూనిట్లు మంజూరు చేసేలా సదరు సంస్థ నిర్ణయించింది. మహిళా సంఘాల సభ్యులకు 2 నుండి 3 కిలో వాట్‌ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ పలకలను సబ్సిడీపై మంజూరు చేస్తారు. అంతేగాక ఇంటిపై ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటారు. 2 కిలోల వాట్‌ల సౌర విద్యుత్ యూనిట్ ద్వారా రోజు 8 యూనిట్‌ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. నెలకు 150 నుండి 250 యూనిట్‌ల వరకు విద్యుత్ వినియోగించే మధ్య తరగతి కుటుంబాలు 2 కిలో వాట్‌ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకోవాలి. 350 యూనిట్‌ల వరకు విద్యుత్ వినియోగించే వారు 3 కిలోవాట్‌ల సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేసుకుంటే సరిపోతుంది. సౌర విద్యుత్‌తో పలు ప్రయోజనాలు కలుగుతున్న నేపథ్యంలో స్త్రీ నిధి నుండి రుణ సదుపాయం కల్పించి మహిళా సంఘాల సభ్యులకు సోలార్ యూనిట్లు మంజూరు చేయనున్నారు. విద్యుత్ బిల్లులు కూడా తగ్గుతాయి. కిలో వాట్స్‌ను బట్టి యూనిట్ విలువలను ప్రభుత్వం నిర్ణయించింది. రాయితీలు సైతం యూనిట్ సామర్థ్యం, కిలోవాట్స్ ప్రకారం నిర్ణయించారు. యూనిట్ విలువ ప్రకారమే రాయితీ సౌకర్యం కూడా కల్పించారు. లబ్ధిదారుల వాటా కూడా ఉంటుంది. లబ్ధిదారులు చెల్లించాల్సిన ఈఎంఐ కూడా సంస్థ నిర్ణయించింది. ఈ అంశాలన్నింటిపై డిఆర్‌డిఎ అధికారులు మహిళలకు అవగాహన కల్పిస్తూ ఇళ్లపై సోలార్ యూనిట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. సౌర యూనిట్‌ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ మిగిలితే పవర్ గ్రిడ్‌లకు విక్రయించుకునే అవకాశం కూడా టిఎస్ రెడ్కో కల్పిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. మిగిలిన విద్యుత్ విక్రయించగా వచ్చే ఆదాయంతో తీసుకున్న రుణాన్ని కూడా చెల్లించుకోవచ్చు. సౌర విద్యుత్ యూనిట్ ఏర్పాటు చేస్తే 20 - 25 ఏళ్ల వరకు పలకలు పనిచేస్తాయని పేర్కొంటున్నారు. లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ ఎంపిక కూడా చేస్తున్నారు. ఈ యూనిట్‌ల ఏర్పాటు విషయంలో గ్యారెంటీ కూడా ఇస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఇదొక మంచి అవకాశం కావడంతో ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## ఆదర్శానికి ఆమడ దూరంలో మోడల్ స్కూల్

(మొదటి పేజీ తరువాయి..)

విస్తీర్ణంలో ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి అన్ని హంగులతో మోడల్ స్కూల్‌ను నిర్మించింది. స్థానిక మోడల్ స్కూల్‌లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు సుమారు 754 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కాగా మధ్యాహ్న భోజన పథకం అమలు తీరులో నాణ్యత లేకపోవడంతో విద్యార్థులు తమ ఇంటి నుండే టిఫిన్ బాక్సులు తెచ్చుకుని భోజనం చేస్తున్నారు. తాగు నీటి సరఫరా లేక విద్యార్థులు, సిబ్బంది సతమతమవుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాలకు మంజూరైన నిధులను సంబంధిత అధికారులు పక్కదారి పట్టిస్తూ విద్యార్థుల బాగోగులను చూడడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. సిబ్బంది సరిగా లేకపోవడంతో పురుగుల అన్నం, నీళ్ల చారుతో విద్యార్థులకు వడ్డిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. పాఠశాలలో 754 మంది విద్యార్థులకు గాను ఒకే ఒక్క పారిశుధ్య కార్మికురాలు విధులు నిర్వహిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో ప్రభుత్వ అధికారుల చిత్తశుద్ధికి నిదర్శనంగా పలువురు విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులు విద్యతో పాటు సరైన ఆహారం అందించాలనే ప్రభుత్వ ల క్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. గత కొన్ని రోజుల నుండి వాడుక నీరు రాక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ప్రధానోపాధ్యాయులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఉదయం, సాయంత్రం విద్యార్థుల చేత చాకిరీ పనులు చేపిస్తూ ఇబ్బందులు పెడుతున్నారనే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థినిలు ఇంటి వద్దనే కాకుండా పాఠశాలలో కూడా చీపుర్లు పట్టి ఊడ్చడం అందరినీ కలిచివేసింది. ఎక్కడ చూసినా పాఠశాల పరిసరాలు చెత్తా చెదారంతో దర్శనమిస్తున్నాయి. మూత్రశాలలు, మరుగుదొడ్లను గత కొంత కాలంగా శుభ్రం చేయకపోవడంతో కంపు కొడుతున్నాయి. ప్రభుత్వ ఖజానాను ఎస్ఎంసి కమిటీకి తెలియజేయకుండా ఖాళీ చేస్తున్నారని కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి కమిటీల సమన వ్యయ లోపం కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే రూ. 8 లక్షల వరకు ఆధారాలు లేకుండా పోయాయని, సదరు నిధులు ఎక్కడికి పోయాయని ఎస్ఎంసి కమిటీ సభ్యులు చెరుకు శ్రీరాంగౌడ్ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని, ప్రభుత్వం నుండి వచ్చిన నిధులకు లెక్కలను పారదర్శకంగా చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామీణుల చెంతకు వైద్యసేవలు

కట్టంగూర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

తెలంగాణలో సిఎం కెసిఆర్ అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని రూ.1.56కోట్లతో నిర్మించనున్న ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్ర భవన నిర్మాణ పనులకు వారు ముఖ్యఅతిథిలుగా విచ్చేసి శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా బడుగుల, చిరుమర్తిలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి ఆధ్వర్యంలో వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు మరింత మెరుగ్గా అందుబాటులోకి వచ్చాయన్నారు.దేశంలోనే ఉత్తమ వైద్యసేవలు అందిస్తున్న 3వ రాష్ట్రంగా మన తెలంగాణను నీతి ఆయోగే గుర్తించడం మనందరికీ గర్వకారణని పేర్కొన్నారు. తెలంగాణ సీఎం కెసిఆర్ కృషి వల్ల 2014లో 92గా ఉన్న మాతృ మరణాల రేటు 2022 నాటికి గణనీయంగా తగ్గి 43కి చేరిందని, నేడు దేశంలో అతి తక్కువ మాతృ మరణాలు జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ మూడో స్థానంలో ఉన్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతీ లక్ష జనాభాకు 19ఎంబిబియస్ సీట్లు, 7 పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లతో దేశంలోనే రెండోస్థానంలో ఉన్నదని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో కేవలం 1400 ఆక్సిజన్ బెడ్లు ఉంటే వాటి సంఖ్యను ఇరవై రెట్లు పెంచి 27,966 బెడ్లకు పెంచిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందని చిరుమర్తి పేర్కొన్నారు. 2018లో ప్రారంభమైన కంటి వెలుగు పథకం ద్వారా 1 కోటి 54 లక్షల మందికి పరీక్షలు నిర్వహించి, 40లక్షలకు పైగా కళ్ళద్దాలను పంపిణీ చేసి కేసిఆర్ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని, రాష్ట్రం ఏర్పడిన తరువాత జిల్లాకో మెడికల్ కాలేజి ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో కేవలం మూడే డయాలసిస్ సెంటర్లు ఉంటే నేడు 104 డయాలసిస్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. డయాలసిస్ పేషెంట్లకు ఆసరా పింఛన్లు అందిస్తుండటంతోపాటు వారికి ఉచిత బస్‌పాస్ సౌకర్యం కుడా తెచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. జిల్లాలోని నకిరేకల్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ ఆశీస్సులతో మంత్రులు హరీష్‌రావు, జగదీశ్‌రెడ్డి సహకారాలతో నకిరేకల్‌లో 100పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.32 కోట్లు మంజూరుకాగా పనులు కూడా ప్రారంభమయ్యాయని, మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో కట్టంగూర్ ప్రాథమిక వైద్యఆరోగ్య భవన నిర్మాణానికి రూ.1.56 కోట్ల మంజూరుతోపాటు నియోజకవర్గ పరిధిలోని 12 హెల్త్ సబ్ సెంటర్లకు రూ.2.40 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే చిరుమర్తి వివరించారు. మానవత్వంతో చికిత్స అందించాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బల రామ్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ ఛైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ లోకసాని వేణుగోపాల్‌రెడ్డి, శాలిగౌరారం సిఐ రాఘు వరావు,మండల తహశీల్దార్ గుగులోతు దేశ్యానాయక్, సర్పంచులు గుర్రం సైదులు, వడ్డె సైదిరెడ్డి,బొల్లెద్దు ప్రియాంక,పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, దాసరి సంజయ్,క్లాస్ 1 కాంట్రాక్టర్ కక్కిరేణి వెంకటేశ్వర్లుగౌడ్, కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాష,ఎంపిటిసిలు ఎడ్ల పురుషోత్తంరెడ్డి, తవిడబోయిన భవాణి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్డె ఎసి సైదిరెడ్డి, కట్టా జానకిరెడ్డి,ఇన్‌చార్జి ఎంపిడిఓ చింతమల్ల చలపతి, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడు కొండలు,మండల వైద్యాధికారిణి డాక్టర్ బి.స్వప్న, ఎఎస్ఐ ఆర్.అంజయ్య, వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుని సన్నిధిలో గవర్నర్

(మొదటి పేజీ తరువాయి..)

శుక్రవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని వటపత్ర సాయి అలంకారంలో వజ్రవైడూర్యాలు, వివిధ రకాల పుష్పాలతో, వటపత్రాలతో నయనమనోహరంగా, ముగ్ధమనోహరంగా అలంకరించి వేదమంత్రాలు, వేదపారాయణలు, మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభంగా ఆలయ తిరు విధుల్లో సేవపై ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆకులపై స్వామి పవళించి తల్లి గర్భంలోని లోకములన్నంటికి పాదారవిందము చేత నోటి ద్వారా అమృతము అందిస్తూ కాపాడిన శ్రీమన్నారాయణ తత్త్వము గోచరిస్తుందని, వటపత్రశాయి అలంకార విశిష్టతను ఆలయ అర్చకులు వివరించారు. అలాగే 27వ తేదీన ఎదుర్కోలు, 28న తిరుకళ్యాణం, 1న రథోత్సవం నిర్వహించనున్నారు.

**–ఉత్సవాల్లో పాల్గొన్న గవర్నర్ తమిళ్ సై సౌందర్ రాజన్**

యదాద్రి శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు నాలుగో రోజు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్‌సై సౌందర్ రాజన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణకుంభ స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసిన అనంతరం బ్రహ్మోత్సవాలల్లో భాగంగా వటపత్ర సాయి అలంకారంలో శ్రీ స్వామివారి అలంకరణ కార్యక్రమంలో గవర్నర పాల్గొన్నారు. గవర్నర్ వెంట జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, వివో గీత తదితరులు పాల్గొన్నారు.


## శివుడినే మాయం చేసిన దుండగులు

(మొదటి పేజీ తరువాయి..)

శివలింగాన్ని పోలిన ఆ విగ్రహం చూడగానే భక్తిభావం పెంపొందేలా దర్శనమిస్తూ ఉండేది. ఆద రణ లేని ఈ శివాలయం గురించి గతంలో వార్త పత్రిక వెలుగులోకి తీసుకు రావడంతో పర్వదినాలలో ప్రజలు అక్కడ పూజలు జరిపేవారు. ఎండకు ఎండి వానకు తడిచే ఆ విగ్రహాలపై సిమెంట్ రేకులతో పందిరి కూడా వేయడం జరిగింది. ఈ క్రమంలోనే గురువారం గుర్తు తెలియని దుండగులు కొందరు శివలింగాన్ని పెకిలించుకొని మాయం చేశారు. ఈ సంఘటపై గ్రామస్థులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వేరే ప్రాంతంలో గుడి కట్టేందుకు ఎవరైనా తీసుకువెళ్లారా అనుకుందామంటే పానవట్టంతో సహా తీసుకుపోయి ఉండాలని, గుప్తనిధుల కోసం ఎవరైనా ఈ చర్యకు పాల్పడ్డారా అనుకుంటే ఆరుబయట ఉన్న విగ్రహం కింద ఏమీ లభించవని అదీగాక గుప్త నిధుల కోసం ప్రయత్నించే వాళ్లు విగ్రహాలను ధ్వంసం చేయడమో లేదా పక్కకు తొలగించడమో చేసేవారని, ఇదంతా భూములను కబ్జా చేసేందుకు కబ్జారాయుళ్లు చేసిన కుతంత్రంగానే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే గుట్టను అన్నివైపులా కొందరు తవ్వేసి భూములను చదును చేసుకున్నారు.మధ్యలోఉన్న గుడి ప్రాంతం మాత్రమే మిగిలిపోయి ఉంది. ఎవరైనా భక్తులు ముందుకు వచ్చి గుడి నిర్మాణం జరిపితే ఆ భూములతోపాటు ఆక్రమించుకున్న తమ భూములు కూడా పోతాయేమోనన్న భయంతో ఎవరైనా ఈ చర్యకు పాల్పడి ఉంటారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న వాడపల్లి ఎస్ఐ మామిడి రవికుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి..)



సూర్యాపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: జిల్లాలోని చింతలపాలెం మండలం ఎర్రకుంట తండాకు చెంది వాంకుడోతు నాగరాజు మండల పరిధిలో పగలు సమయంలో బయటి నుంచి ఇంటికి తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనములు చేయుచున్న దొంగను అరెస్టు చేయడం జరిగింది. ఇతని నుండి 13.5 లక్షల విలువగల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించామని ఎస్పీ అన్నారు. ఈ కేసు డిటెక్ట్ చేయడంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసిన కోదాడ డిఎస్పీ .ఇ వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రత్యేక దృష్టి పెట్టిన కోదాడ రూరల్ సీఐపీఎన్‌డి ప్రసాద్, చింతలపాలెం ఎస్ఐ యం. కృష్ణారెడ్డి, హెచ్‌సీలు ఎ. లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, పీపీ నాగరమేష్, ఎం. రామారావు, హెచ్‌జీలు రవి, లచ్చయ్యలను ఎస్పీ అభినందించారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కూచి పూడి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఇన్స్యూరెన్స్ చెక్కులు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ స్వయంగా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహానికి రూ. 5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ డ్రైనేజి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పెట్టని కోటలని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటున్న ఏకైక పార్టీ టిఆర్ఎస్ మాత్రమేనని, దేశంలో ఇలాంటి పార్టీ లేదన్నారు. 60 లక్షల సైన్యం ఉన్న పార్టీ కూడా ఇదేనన్నారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారికి ఉచిత భీమా



చేసి, వారు చనిపోతే వారి కుటుంబానికి ఆసరాగా ఉంటూ వారికి ఉచిత భీమా చేసి వారు చనిపోతే వారి కుటుంబానికి ఆసరాగా ఉంటున్న పార్టీ కూడా ఇదేనన్నారు. పార్టీ కార్యకర్తలు కూడా పార్టీకి అండగా ఉండాలని చెప్పారు. గ్రామానికి చెందిన పార్టీ క్రియాశీల కార్యకర్తలు ముగ్గురు కొద్ది నెలల క్రితమే ప్రమాదవశాత్తు మరణించగా వారికి రూ. 2 లక్షల చెక్కులను ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అందజేశారు. పేదల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతా కవితారెడ్డి, జడ్పీటీసి మండలపు కృష్ణకుమారి శేషు, సర్పంచ్లు శెట్టి సురేష్ నాయుడు, భూక్యా సైదానాయక్, ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షుడు అబ్దుల్, బాదావత్ బాబూరావు, టిఆర్ఎస్ నాయకులు భాస్కర్, అప్పారావు, మల్లెల బ్రహ్మయ్య, రామారావు, శెట్టి శ్రీను, తిరుపతయ్య, మాజీ సర్పంచ్ బాబూరావు, వెంకటేశ్వర్లు, రామకృష్ణయాదవ్, క్రాంతికుమార్, బాలకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంఖుస్థాపన

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని చిమిర్యాల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఎంపిపి చింతా కవితారెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శైలజ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గడిపూడి శ్రీకాంత్, ఎంపిటిసి కలకొండ సౌజన్య బాలకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షుడు పెంట్యాల విష్ణువర్ధన్, పార్టీ కార్యదర్శి నల్లూరి అప్పారావు, కొండ పూర్ణ, సత్యం, కలకొండ దేవమణి, గూడపూరి నాగేష్, దావీద్, జాను, వెంకటయ్య, ఆదినారాయణ, పుల్లారి బాబు, నందిగామ రాజశేఖర్, ఆనంద్, గురోజు లింగారావు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# సంపూర్ణ అంధత్వ రహిత సమాజ నిర్మాణానికి కంటి వెలుగు

**మునగాల, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**

రాష్ట్రంలో సంపూర్ణ అంధత్వ రహిత సమాజ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపిపి యలకా బిందు నరేందర్రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నర్సింహులగూడెం గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి చూపు సమస్యలతో భాదపడుతున్న వారికి వైద్య సేవలందించి వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందించేందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ముందు చూపుతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలతో పాటు ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు ఆమె తెలిపారు. మార్చి 14 వరకు



గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించనున్నట్లు వైద్యాధికారి యెల్లా శ్రీశైలం తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు మెడికల్ ఆఫీసర్ కత్తి రవళి, హెల్త్ సూపర్వైజర్ రామకృష్ణ, కంటి వెలుగు టీమ్ మేనేజర్ లింగం, డిఈవో శైలజ, ఎఎన్ ఎంలు, ఆశా వర్కర్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సు

**మునగాల, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని రేపాల గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి అనిల్కుమార్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట రైతులకు లాభదాయకంగా ఉంటుందని, రైతులందరు దృష్టిసారించి ఆయిల్ ఫామ్ సాగు చేయాలన్నారు. ఎకరానికి 57 మొక్కలు నాటుకోవచ్చన్నారు. ఇప్పటి వరకు పంట రుణాలు తీసుకోని రైతులు ఎవరైనా ఉంటే వ్యవసాయ విస్తరణాధికారికి తెలియజేయాలన్నారు. మాట్లాడుతూ యూరియా అధిక మోతాదులో వాడకూడదని తెలియజేశారు. ఈ బిందు సేద్య పరికరాలకు ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, ఇతరులకు 90 శాతం సబ్సిడీని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. నాలుగు సంవత్సరాల పాటు యాజమాన్య చర్యలకు వారానికి రూ. 2100, అంతర పంటలకు రూ. 2100 అందజేస్తుందన్నారు. ఆసక్తి గల రైతులు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈవో నాగు, ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ అమర్నాథ్, సర్పంచ్ పల్లి రమణా వీరారెడ్డి, రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ ఆదిరెడి , రైతులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**




మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ గురించి, పంట రుణాల గురించి రైతులకు శిక్షణ కల్పించారు. కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు తంగెళ్ల వాసు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట రైతులకు లాభదాయకంగా ఉంటుందని, రైతులందరు దృష్టిసారించి ఆయిల్ ఫామ్ సాగు చేయాలన్నారు. ఇప్పటి వరకు పంట రుణాలు తీసుకోని రైతులు ఎవరైనా ఉంటే వ్యవసాయ విస్తరణాధికారికి తెలియజేయాలన్నారు. సొసైటీ చైర్మన్ సూర్యం మాట్లాడుతూ యూరియా అధిక మోతాదులో వాడకూడదని తెలియజేశారు. ఈ సదస్సులో పతంజలి కంపెనీ డీజీఎం యాదగిరి, ఉద్యానవన అధికారిణి అనిత, ఎఈవోలు మహేష్, యూనస్, రుచి సోయా కంపెనీ ప్రతినిధులు వెంకట్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వపరిపాలనా దినోత్సవం

**మునగాల, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని రేపాల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులు, ప్రజాప్రతినిధులు, అనధికారులుగా వ్యవహరించి సందడి చేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, స్వరూప, ఎండిఎం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణకు చర్యలు

**నడిగూడెం, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**



హరితహారంలో భాగంగా రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కల సంరక్షణకు ఆయా గ్రామాల సర్పంచ్లు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఎండలు తీవ్రమవడంతో మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు గ్రామపంచాయితీల ట్యాంకర్ల సహాయంతో మొక్కలకు నీరు పోసి సంరక్షిస్తున్నారు. గతంలో నిర్వహించిన హరితహారంలో గ్రామాల్లో మొక్కలు నాటారు. చుట్టు ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేశారు. ఈ వేసవిలో ఎండిపోకుండా ఉండాలంటే రోజు నీరు పోయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో కొంత కాలంగా పెంచిన మొక్కలు ఎందుకు పనికి రాకుండా పోయే ప్రమాదం ఉంది. ఈ క్రమంలో గ్రామపంచాయితీ సర్పంచ్లు, కార్యదర్శులు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నారు.

# తహసీల్దార్గా బాధ్యతలు చేపట్టిన జవహర్లాల్

**మునగాల, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**



మండల తహసీల్దార్గా జవహర్ లాల్ శుక్రవారం కార్యాలయంలో భాద్యతలు స్వీకరించారు. గతంలో తహసీల్దార్గా విధులు నిర్వహించిన కృష్ణానాయక్ బదిలీపై మేడ్చల్ జిల్లాకు వెళ్లడంతో ఆయన స్థానంలో జవహర్లాల్ భాద్యతలు స్వీక రించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్గా విధులు చేపట్టారు. మండలంలో భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

# అనురాగ్లో క్యాంపస్ డ్రైవ్ నిర్వహణ

**అనంతగిరి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**



స్థానిక అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో (24) 7 ఎఐ కంపెనీ వారి క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు, హెచ్ఆర్ నరేందర్, ఇతర సభ్యులు, టాస్క్ ప్రతినిధి సుధీర్ మాట్లాడుతూ ఈ నాటి సెలక్షన్స్కు 220 మంది హాజరవగా వీరికి ఆన్లైన్ ద్వారా పరీక్ష, పర్సనల్, హెచ్ఆర్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. చివరగా 22 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారు తమ కోర్సు పూర్తి అయిన తరువాత హైదరాబాద్, బెంగుళూరుతో పాటు ఇతర అన్ని బ్రాంచ్లు అమెరికా లాంటి ఇతర కళాశాలలో ఉన్న ఏ బ్రాంచ్లో చేరాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి శివప్రసాద్ మాట్లాడుతూ ఉత్తమ స్కిల్స్ ప్రదర్శన ద్వారా చేసే ఉద్యోగంలో మంచి పదోన్నతి లభిస్తుందన్నారు. కళాశాల చైర్మన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్రెడ్డి చరవాణి ద్వారా ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కళాశాల టిపివో విద్యాసాగర్ క్యాంపస్ డ్రైవ్ను పర్యవేక్షించారు.

## ఘనంగా ప్రింటర్స్‌డే వేడుకలు

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



ప్రపంచ ప్రింటర్స్‌డే దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణంలోని బాలాజినగర్‌లో అచ్చు యంత్రం కనుగొన్న జాన్‌గూటెన బర్గ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు సురకంటి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ తాము ఉపాధి పొందుతూ మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్రింటింగ్ వృత్తినే నమ్ముకుంటూ అనేక ఏళ్లుగా జీవనం సాగిస్తున్నామని, నేడు రోజు రోజుకు పెరుగుతున్న ధరలతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ప్రభుత్వాలు తమకు రాయితీలు కల్పించి ఆదుకోవాలన్నారు. ఈ వృత్తిపై అనేక మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు అందించి ప్రింటర్ల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి అంతర్జాతీయ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సురకంటి రాజేందర్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, సుంకు శ్రీనివాస్, సింధు వెంకటేశ్వరరావు, దాసరి శ్రీనివాస్, బబులు, చంద్రారెడ్డి, రవి, ఏసుబాబు, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడం అభినందనీయం

*అనంతగిరి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



పాఠశాలలో ఉత్తమ భోదనతో పాటు క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డి అభినందనీయుడని గోండ్రియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. హరికిషన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు అశోక్‌రెడ్డి వాలీబాల్ క్రీడాకారులకు స్పోర్ట్స్ షూస్ అందజేసిన సందర్భంగా అభినందిస్తూ మాట్లాడారు. దాతల సహకారంతో పాఠశాల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించా లన్నారు. దాతల సహకారాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలకు మంజూరు చేసిన క్రీడా నిధులతో కొనుగోలు చేసిన క్రీడా పరికరాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగజ్యోతి, అశోక్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, మండవ ఉపేందర్, విజయ్, వెంకటరత్నం, జానకిరామయ్య, పీఈటి రంగారావు, మెటికల నాగేశ్వరరావు, రజని తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. మండలంలోని నారాయణపురం గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. అంధత్వ రహిత సమాజ నిర్మాణానికై ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్య క్రమంలో జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ నాగేందర్‌రెడ్డి, వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, అనిత, ఎంపీవో లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, మాలతి, వైద్య సిబ్బంది విజయ్, రమాదేవి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులకందేలా చూడాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచన అన్నారు. మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో శుక్రవారం ప్రజా గోస - బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్ర కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని పార్టీని బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియపరచి జరగబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఎన్నో అభివృద్ధి స ంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, ఆనంద్‌కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి, సత్యనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలి

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



కొత్తగూడెం మేజర్ కాలువ పరిధిలోని గ్రామాలకు ఎన్నెస్పీ అధికారులు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి చేతికి వచ్చిన పంట పొలాలను కాపాడుకోవాలని సిపిఐ రైతు స ంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లు ప్రసాద్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం కోదాడలోని ఎన్నెస్పీ ఈఈ పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని రైతులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. శాంతినగర్, మొగలాయికోట, లక్కవరం, తమ్మరబండపాలెం, గోండ్రియాల, కొత్తగూడెం గ్రామాల రైతులు రబీ సీజన్‌లో వేసిన వరి పంట పొట్ట దశకు వచ్చిందని అధిక ఉష్ణోగ్రతలతో నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి కాలువలో పూడికను తొలగించి పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రైతులు బద్దం వెంకటరెడ్డి, మాతంగి ప్రసాద్, శ్రీనివాసరావు, పుల్లయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాయి మందిరానికి రూ. 51,116 విరాళం

*నడిగూడెం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన పందిరి పెద రామచంద్రారెడ్డి ధర్మపత్ని లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకట్‌రెడ్డి, పద్మ దంపతులు రూ. 51,116 శుక్రవారం విరాళంగా అందజేశారు. దాతలను సాయి ట్రస్టు సభ్యులు అభినందించారు. దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తుండడంతో భోజనశాల నిర్మాణానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, భోనగిరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కోదండరామస్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



పట్టణంలో నూతనంగా పునర్నిర్మిస్తున్న శ్రీ కోదండరామస్వామి దేవాలచీయంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం కావడంతో ఆలయ అర్చకులు అమ్మవారిని తీరొకక్క పూలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వ హించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దర్శించుకున్నారు. కాగా ఆలయ ప్రాంగణంలో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా ట్రస్టు వారి ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారి భక్తుల సహకారంతో 350 మందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా పాల్గొన్న యాదా రమేష్, దాతలు, ట్రస్టు సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాధంశెట్టి శ్రీనివాసరావు, సాంబశివరావు, పబ్బా గీత, బండారు శ్రీనివాసరావు, రమణ, సునీత, మణి రంజిత్, కనుమర్లపూడి నర్సింహరావు, గుడుగుంట్ల సాయి, ఇరుకుళ్ల చెన్నకేశవరావు, వెంపటి ప్రసాద్, వెంకటేశ్వర్లు, కాటేపల్లి నెహ్రూ, రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రెస్‌క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సురేష్ ఎన్నిక

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

ఇటీవల కోదాడ పబ్లిక్ క్లబ్‌లో నిర్వహించిన నియోజవర్గ సమావేశంలో టియుడబ్ల్యుజె హెచ్ 143 నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ప్రెస్‌క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా చింతలపాటి సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ జిల్లా భాద్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు, ఐజెయు ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, టియుడబ్ల్యుజె హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు వజ్జ వీరయ్య, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారంగుల అంజిగౌడ్, కార్యవర్గ సభ్యులు బంకా వెంకటరత్నం, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్‌కు, కోశాధికారి పడిశాల రఘుకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో యూనియన్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుడికి ఆర్థిక సహాయం

*మునగాల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



2004-05 విద్యా సంవత్సరంలో నడిగూడెం ఉన్నత పాఠశాలలో చదువుకున్న జగన్నాథపురం గ్రామానికి చెందిన వీరప్రసాద్ తండ్రి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో వీరప్రసాద్ తోటి స్నేహితులందరూ కలిసి రూ. 11,600 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు జానీ, సైదులు, నరేష్, గోవర్ధన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమార్చనలు

*మేళ్ళచెరువు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్ శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నాయి.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి

*తిరుమలగిరి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలపరిధిలోని మొండిచింతతండా గ్రామపంచాయితీ కార్యాలయంనందు రెండవ విడత కంటి వెలుగు కార్య క్రమాన్ని ఎంపిటిసి జమీలాల్ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక ్కరు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించుకొని అవసరం ఉన్న వారు ప్రభుత్వం ఇచ్చే అద్దాలు, మందులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సిహెచ్‌వోబిచ్చునాయక్, క్యాంప్ డాక్టర్ సమతారాణి, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, సంధ్యారాణి, పంచాయితీ కార్యదర్శి కిరణ్, సరిత, రజిత, ఝాన్సీరాణి, ఎల్లేష్, వార్డుమెంబర్ కమలాకర్, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ

*తిరుమలగిరి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని తొండ, మామిడాల రైతు వేదికలలో వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యానశాఖ అధికారి స్రవంతి మాట్లాడుతూ నీటి వసతి ఉన్న రైతులు సంవత్సరం పొడుగునా ఆయిల్‌ఫామ్ పంటలు సాగు చేసుకుంటే రాబోయే రోజులలో మంచి పంట దిగుబడి తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆయిల్‌ఫామ్ పంటను వేసుకునే రైతులకు ప్రభుత్వంమొక్కలకు సబ్సిడీ అందజేస్తుందని, పంట దిగుబడి రావడానికి నాలుగు సంవత్సరాల సమయం పడుతుందని ఈ సమయంలో అంతర పంటలు వేసుకోవడానికి ప్రభుత్వం రాయితీ ఇస్తుందని చెప్పారు. ఒక ఎకరంలో 50 ను ండి 57 మొక్కల వరకు వేసుకోవచ్చునన్నారు. ఒక ఎకరానికి 12 నుండి 15 టన్నుల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఆసక్తిగల రైతులు నేరు గా వ్యవసాయశాఖ ద్వారా గానీ దరఖాస్తులను చేసుకోవచ్చని సూచించారు. మండలంలో రైతు పట్టాబుక్ నుండిబ్యాంకులలో పంటరుణాలు తీసుకోవలసిన రైతులు వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం ఇస్తే సంబంధిత బ్యాంక్ మేనేజర్‌తో మాట్లాడి పంటరుణాలు ఇప్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిబి.వెంకటేశ్వర్లు, మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ అశోక్‌రెడ్డి, ఏఈవోలు వెంకటరెడ్డి, శ్రీను, రైతులు కారుపోతుల అంజయ్య, వెంకటరెడ్డి, టిక్యానాయక్, అంగోతు హరిశ్చంద్రు, ఉపేందర్, రైతులు తదితరులు పాల్గొనా న్నరు.

## ప్రభుత్వ పథకాలతో బలహీన వర్గాల అభివృద్ధి

**- ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

*దామరచర్ల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

బడుగు బలహీన వర్గాల కోసం తెలంగాణ సర్కార్ ప్రవేశపెట్టే అద్భుతమైన పథకాలతో అభివృద్ధిపథంలో దూసుకు పోతున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలకేంద్రంలో దళిత బంధు పథకం కింద నాన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో ఏరా ్పటు చేసిన పలు దుకాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేనివిధంగా దళితుల అభివృద్ధి కోసం ఒక్కొక్క కుటుంబానికి రూ.10 లక్షలు ఇచ్చిన భారస ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ పథకాలతో దళితుల అభ్యున ్నతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపిపి దీరావత్ నందిని, జడ్‌పిటిసి ఆంగోతు లలితాహాతీరాం, కుందూరు వీరకోటిరెడ్డి, పడిగపాటి కోటిరెడ్డి, సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, బైరం గోపి తదితరులు పాల్గొన్నారు.



## న్యాక్ ద్వారా ఇచ్చే శిక్షణను నిరుద్యోగులు వినియోగించుకోవాలి

**- కొప్పుల సైదిరెడ్డి, జడ్‌పిటిసి**

*హుజూర్‌నగర్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపుర ం గ్రామంలో న్యాక్ ద్వారా శిక్షణ పొందిన కార్మికులకు యూనిఫామ్స్ అందించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హుజూర్‌నగర్ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ రమ్య నాగరాజుతో కలిసి శిక్షణ పొందిన వారికి యూనిఫామ్స్, హ్యాండ్‌బ్యాగ్, హెలె ్మట్, ఇతర స్టేషనరీని అందించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత ్వం కార్మికశాఖవారి సహ కారంతో భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి, నేషనల్ అకాడమీ వారి కన్‌స్ట్రక్షన్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కార్మిక సంక్షేమ మండలిలో పేర్లు నమోదై లేబర్ కార్డు ఉండి 18 సంవత్సరాలు నిండి 45



సంవత్సరాలలోపు ఉ న్న వారికి తాపీపని, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, పెయింటర్లకు 15 రోజుల పాటు ఉచిత నైపుణ్య శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ కాలంలో మధ్యాహ్న భోజనంతోపాటు 15రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారికి తెలంగాణ ప్రభుత్వం రూ.4,500లు స్టైఫండ్, సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ముఖ్యమంత్రికెసిఆర్, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి సహాకారంతో హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ (ఎన్‌ఏఏసి) సెంటర్‌ను హుజూం నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయించి నియోజకవర ్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాలలో ఇస్తున్నటువంటి శిక్షణ నైపుణ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షణ రిసోర్స్‌పర్సన్ సుదర్శన్, శ్రీనివాస్,వార్డు సభ్యులు శాఖమూరి పాపారావు, జింకల వెంకటేశ్వర్లు, పిఎస్ఎస్ డైరెక్టర్ సాముల నర్సిరెడ్డి, కట్ట శ్రీనివాస్, జింకల శ్రీనివాస్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రూ.లక్ష రుణమాఫీ తక్షణమే అమలు చేయాలి

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

రూ.లక్ష రుణమాఫీ చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ రైతుసంఘం ఆధ్వర్యంలో శు క్రవారం నేరేడుచర్ల తహసిల్దార్ సరితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాలు చిత్తశుద్ధితో అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం వెనకపట్టు పట్టిందని ఆరోపించారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో విఫలమైందని రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా రూ.90వేలలోపు మాఫీ చేస్తాం అనటం విడ్డూరమే అని విమర్శించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరరాక బ్యాంకు నుండి తెచ్చినరుణాలు కట్టలేక ఇబ్బంది పడుతున్న రైతుల బాధలను గుర్తించి ఇప్పటికైనా రుణమాఫీ చేసి ఆదుకోవాలన్నారు. ఇల్లు లేనివారికి ఇళ్ల స్థలాలు ఉంటే రూ.3 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ ్యవసాయ కార్మికసంఘం సూర్యపేట జిల్లా



ఉపాధ్యక్షుడు రావుల సత్యం, పట్టణ సిపిఐ కార్యదర ్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకులు రేఖ ఉపేందర్, అనంతు ఆంజనేయులు, ఎం.దేవయ్య, సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగన్నగౌడ్

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

ఐఎన్‌టియుసి జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన యరగాని నాగన్నగౌడ్‌ను నియమిస్తూ ఆల్ ఇండియా ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. భారతదేశ రాజధాని న్యూఢిల్లీలో రెండు రోజులపాటు 33వ ఐఎన్‌టియుసి ప్లీనరీ సమా వేశాలు జరిగాయి. అందులో భాగంగా రెండవరోజు ప్లీనరీలో జరిగిన ఎన్నికలలో నాగన్నగౌడ్‌ను రెండవసారి జా తీయ ఐఎన్‌టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ,



ఆం ధ్ర రాష్ట్రాలలో ఐఎన్‌టియుసి బలోపేతం కొరకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంద ని, తన శ్రమను గుర్తించిన ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి తనపై నమ్మకంతో రెండవసారి ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం పట ్ల కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానన్నారు. పలువురు ఉమ్మడి నల ్గొండ జిల్లా ఐఎన్‌టియుసి నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఐఎన్‌టియుసి బలోపేతం, కార్మికుల సమస్యల పట్ల ఆయనకు ఉన్న అంకితభావాన్ని గుర్తు చేస్తూ పలువురు నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఐఎన్‌టియుసి అనుబంధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నట్టల నివారణ మందుల పంపిణీ ముమ్మరంగా కొనసాగుతుంది. గురువారం మండలంలోని పలు గ్రామాలలో పశువైద్య సిబ ్బంది 4 బృందాలుగా ఏర్పడి 2,140 జీవాలకు నట్టలనివారణ మందులను త్రాపించినట్లు మండల పశువైద్యాధికారి రవినాయక్ తెలిపారు. చిల్లేపల్లి గ్రామంలో 432 జీ వాలకు, బోడల్‌దిన్నె గ్రామంలో 302, ముకుందాపురంలో 772 జీవాలకు, దిర్శించర్లలో 634 జీవాలకు పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది నర్సింహాచారి, జావేద్, భాస్కర్, స్వప్న , గోపాల మిత్రలు మెరుగు రామయ్య, జొన్నలగడ్డ సైదులు, భుజంగరావు, సాయికృష్ణ, కొండ నాగరాజు, జీవాల పెంపకం దారులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతివనాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు

*తిరుమలగిరి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని మామిడాల గ్రామంలో పల్లె ప్రకృతివనాన్ని జిల్లా అధికారులు హార్టికల్చర్ ఏడి శ్రీధర్‌పరిశీలించారు. పల్లె ప్రకృతివనంలో మొక్కలు ఎండిపోవద్దని, ఎండిపోయినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ ముకుందారెడ్డి, ఎంపిడివో ఉమేష్‌చారి, ఎంపివో మారయ్య, పంచాయితీ కార్యదర్శి, గ్రామసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త




కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల నాటికి బిజెపిని క్షేత్ర స్థాయి నుండే ప్రతి కార్యకర్త, నాయకులు బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పీటీసీ శేపూరి రవీందర్ సూచించారు. ప్రజా గోస - బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉరుమడ్ల, ఎలికట్టె గ్రామాల్లో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, శక్తి కేంద్రం ఇంచార్జి పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళల కోలాట ప్రదర్శనలతో పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలు, యువకుల ఉత్సాహం చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కెసిఆర్ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి తాగుబోతుల తెలంగాణగా మార్చాడని విమర్శించారు. గత ఎన్నికల్లో సీఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను విస్మరించాడని, తెలిపారు. హామీలు నెరవేర్చని కెసిఆర్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎలికట్టెలో నూతనంగా నిర్మించిన పార్టీ దిమ్మెను ప్రారంభించి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మైళ్ల నర్సింహ, మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ గౌడ్, మాస శ్రీనివాస్, కోరబోయిన లింగస్వామి, గరిషె రవికాంత్, గంజి గోవర్ధన్, సుంకరి మల్లేష్‌గౌడ్, ఈదుల పవన్, చింతకాయల రాము, పులుగు శ్రీనివాస్, గుడిపాటి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



గిరిజనులు, బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ అని, దేశం గర్వించదగ్గ గొప్ప సంఘ సంస్కర్త, ఆధ్యాత్మిక వేత్త అని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ భోదనలు ప్రతి ఒక్కరు అనుసరించాలని జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన సంత్ సేవాలాల్ 284వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, ట్రైకార్ చైర్మన్ రాంచంద్రనాయక్‌లతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. 1739లో జన్మించిన సేవాలాల్ చెప్పిన అంశాలు ఎన్ని యుగాలకైనా పనిచేస్తాయన్నారు. వాటిని నిత్య జీవితంలో అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతిని అధికారకంగా నిర్వహిస్తుందని, వారి సేవలు, వారి భోదనలు, వారి చరిత్ర ప్రజలకు చేరే విధంగా జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్‌కుమార్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌నాయక్, తిరుమలగిరి ఎంపిపి భగవాన్‌నాయక్, జడ్పీటీసి వంగూరి లక్ష్మయ్య, కేతావత్ దేవ్లా, జగన్‌సింగ్, ప్రదీప్‌నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన నాయకులు, తండాల నుండి పెద్ద సంఖ్యలో గిరిజనులు తరలివచ్చారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

## ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

డిండి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



-దైవ చింతనతో వెంకటేశ్వర స్వామి అనుగ్రహముతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి అని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం డిండి మండలం దాసరినేమిలిపూర్‌లో వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత 8ఏండ్ల తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తుందని, ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని భగవంతున్ని కోరారు.అనంతరం ఆలయ కమిటీసభ్యులు ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతా జనార్ధనరావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్లు నాగార్జునరెడ్డి, శ్రీనివాస్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, స్థానిక సర్పంచి నర్సింహరావు,ఎంపీటీసీ ఉపుగంటి శ్రీదేవి ప్రశాంత్‌రావు, జహంగీర్ నరేందర్‌రెడ్డి, బాలయ్య, మాధవరెడ్డి, కొండల్‌రెడ్డి, నరేష్, బొడ్డుపల్లి సంజీవ,సూరి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో ప్రగతి విప్లవం : ఎమ్మెల్యే

డిండి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రగతి విప్లవం కొనసాగుతోందని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. శుక్రవారం డిండి మండలం దాసరినేమిపూర్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి మంజూరైన రూ.5 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు బిఆర్ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతా జనార్దనరావు, రైతు బంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర రావు, పిఎసిఎస్ చైర్మన్లు నాగార్జునరెడ్డి, శ్రీనివాస్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, స్థానిక సర్పంచి నర్సింహారావు, ఎంపిటిసి ఉపుగంటి శ్రీదేవిప్రశాంత్‌రావు, జహంగీర్ నరేందర్‌రెడ్డి, బాలయ్య, మాధవరెడ్డి, కొండల్‌రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో కుక్కల నివారణపై మహిళా సంఘీల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా శుక్రవారం 38వ వార్డులో గల హనుమాన్ నగర్‌లో కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెప్మా సీవో అనిల్ మాట్లాడుతూ కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని, స్కూల్ విద్యార్థులు ఒంటరిగా వెళ్లకుండా గుంపులుగా వెళ్లాలని తెలిపారు. కాలనీవాసులు, మటన్, చికెన్‌షాపు యజమానులు మిగిలిన ఆహార పదార్థాలను వీధుల్లో పడవేయరాదని, కుక్కలు గుంపులుగా కనబడితే మున్సిపల్ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 14420 లేదా 08682-220100కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిలు నాగలక్ష్మి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్టడీ మెటీరియల్ అందజేత

కోదాడ రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



శ్రీ సాయి కోచింగ్ సెంటర్ కోదాడ వారి ఆధ్వర్యంలో ఎస్వీ డిగ్రీ కళాశాలకు గ్రూప్ 2, 3, 4, ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న వారికి స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం విశ్రాంత తెలుగు అధ్యాపకులు మంత్రిప్రగడ భరతరావు ఆవిష్కరించి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టపడి, కష్టపడి చదివితే సాధించలేనిదేమీ లేదన్నారు. ప్రతి ఒక్కరు ఆత్మవిశ్వాసంతో చదివితేనే మనం అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని తెలియజేశారు. ఎస్వి విద్యా సంస్థల చైర్మన్ ముత్తినేని సైదేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యాన్ని చేరుకునేంత వరకు విశ్రమించకుండా శ్రమిస్తే విజయం మీదే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, అనంతారపు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ప్రింటర్ కం స్కానర్ యంత్రం బహుకరణ

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన డాక్టర్ రాచమళ్ల శ్యాంసుందర్, నర్రా భిక్షంరెడ్డి, బూరుగు వెంకన్నలు సుమారు రూ. 12 వేలతో కొనుగోలు చేసిన ప్రింటర్ కం స్కానర్ యంత్రాన్ని వారు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకికి బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే అన్ని అంశాలను ప్రింట్ తీసుకోవడానికి ఈ యంత్రాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్య లక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహ స్వామి నిత్యకళ్యాణంను శు క్రవారం అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగాఆలయంలో ప్రత్యేక పూ జలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్కుమార్, మట ్టపల్లిరావు, కార్యని ర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## గంగమ్మ తల్లి యాదవుల ఇలవేల్పు యాదవ సంఘం


హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 24:



గంగమ్మ తల్లి యాదవుల ఇలవేల్పు అని యాదవ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీలో గంగమ్మ తల్లి అలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని యాదవ సంఘం నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా గణపతి పూజ, నవగ్రహ పూజ, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ యాదవులు ఉన్న అన్ని గ్రామాల్లో ఇప్పటికే గంగమ్మ తల్లి అలయాన్ని నిర్మించడం జరిగిందని, హాలియాలో గంగమ్మ తల్లి అలయాన్ని నిర్మించడం ఎంతో అనందంగా ఉందన్నారు. అలయ నిర్మాణానికి యాదవులంతా తమ వంతు సహాయ సహాకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కడారి అంజయ్య, కట్టేబోయిన గురవయ్య, కౌన్సిలర్ గౌని సుధారాణిరాజారమేష్, కాకునూరి నారాయణగౌడ్, రావుల శ్రీనివాస్, రావుల రాంబాబు, కుంటిగొర్ల శ్రీనివాస్, తగుళ్ల సర్వయ్య, జాల సత్తయ్య, చింతల వెంకటేశ్వర్లు, నడ్డి బాలరాజు, గోవింద్యాదవ్, అల్లి పెద్దిరాజు, పాంపాటి శ్రీనివాస్, రాంచంద్రు, కొండలు, మంద నర్సిరెడ్డి, కుందూరు శ్యాంసుందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి వృత్తి విద్య శిక్షణ కేంద్రంలో శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్బాబు సోదరుడు, కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీను బాబు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపల్లి జిల్లా ఆరెల్లి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల వృత్తి విద్య శిక్షణ కేంద్రంలో అన్నదానం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. శ్రీనుబాబు మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం ఇన్ఛార్జి శనిగరపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు కాశిపాక ప్రశాంత్, బొంకూరి సన్నీ, పెద్దపల్లి మండల ప్రధాన కార్యదర్శి అరగొండ రాజ్కుమార్, పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ నాయకులు తమ్ముడబోయిన రాజ్కుమార్ యాదవ్, మథని బిసి సెల్ పట్టణ అధ్యక్షులు బండారి ప్రసాద్, ఉప సర్పంచ్ ఎలిగేటి నరేష్, మంథని మండల యూత్ ఉపాధ్యక్షులు కొయ్యల దేవేందర్, గొల్లపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

# సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వం లక్ష్యం

### కంటివెలుగు తెలంగాణలో మినహా ఎక్కడా లేదు ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,ఫిబ్రవరి,24ప్రభాతవార్త:



సంపూర్ణ అంధత్వ నిర్మూలన ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 9వ వార్డులో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాదించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటివెలుగు అని అన్నారు. మానవ శరీరంలో అన్నిటికంటే కళ్ళు ప్రధానమని తెలిసికూడా కంటి చూపు పట్ల నిర్లక్ష్యం వహిస్తూ శాశ్వత చూపు కోల్పోతున్నలక్షలాది మందిని చైతన్యపరిచి ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనుండి పుట్టినదే కంటి వెలుగు కార్యక్రమం అని, ఈ తరహా పథకం ప్రపంచంలోనే ఎక్కడా లేదని అన్నారు. చూపు మందగించినవారు చాలామంది ఆసుపత్రుల్లు వెళ్లడానికి నిర్లక్ష్యం వహిస్తున్నారని , వారి కోసమే నేరుగా గ్రామాలలో శిభిరాలను ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ చేస్తున్న కంటివెలుగు ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. తెలంగాణలో కెసిఆర్ ప్రారం భించిన కంటివెలుగు కార్యక్రమం దేశం మొత్తానికి వెలుగనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేశ్గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ, రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, రాజినేని వెంకటేశ్వర్రావు, కమిషనర్ వెంకటయ్య, పిఏసిఎస్ చైర్మన్ తుం నాగార్జునరెడ్డి, పేర్వల జంగారెడ్డి, పొన్నబోయిన సైదులు, హన్మంత్ సాయి, ముత్యాల రవి, ముడవత్ జయప్రకాష్ నారాయణ, మల్లేష్ , తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న హాలియా ఎస్.ఐ.

హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 24:



హాలియా మున్సిపాలిటీకి చెందిన జాతీయ కబడ్డీ క్రీడాకారుడు సందీప్ లెగ్మెంట్కి గాయం కావడంతో సర్జరీ కోసం కావాల్సిన మొత్తం క్రీడాకారని కుటుంబం భరించలేని స్థితిలో ఉండడంతో విషయం తెలుసుకున్న హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్ తన రెండు నెలల జీతం 1,60,522 రూపాయలు కుటుంబ సభ్యులకు పంపించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. రాష్ట్ర స్థాయిలో 6 సార్లు ఉత్తమ కబడ్డీ క్రీడాకారునిగా, 8 సార్లు నేషనల్ ఖేలో ఇండియా విభాగానికి క్రీడాకారుడు ఎంపిక కావడం జరిగింది. కొదిన్ద నెలల క్రితం హర్యానా ఇండియా కబడ్డీ మాజీ కెప్టెన్ అనూప్కుమార్యావ్ కోచింగ్ క్యాంప్ హార్యానాలో శిక్షణలో ఉండగా లెగ్మెంట్కి గాయం జరగడంత క్రీడాకారుని చరిత్ర తెలుసుకొని పేద వాడు కావడంతో చేయూతనందించినట్లు ఎస్.ఐ. క్రాంతికుమార్ తెలిపారు. తన రెండు నెలల జీతాన్ని పేదవాడి వైద్యానికి అందజేసిన ఎస్.ఐ.ని పలువురు అభినందించారు. క్రీడాకారునికి కామినేని అస్పత్రిలో రెండు రోజుల్లో డాక్టర్లు శస్త్ర చికిత్సను నిర్వహించనున్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

...ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,ఫిబ్రవరి,24ప్రభాతవార్త:



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని అవుట్డోర్ స్టేడియంలో రఘువి జిల్లా స్థాయి టోర్నమెంటును ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగి స్తాయని, రేపటి తరానికి క్రీడలు దోహదపడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైఆసకినత పెంచుకోవాలని ఆయన సూచించారు. అదేవిదంగా క్రీడాకారులకు, కళాకారులకు ఎల్లప్పుడూ తనవంతు సహకారం ఉంటుంద న్నారు. క్రీడలు మన ఆరగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేయడం జరిగిందని,ప్రతి విద్యార్థికి రూ.1.20 లక్షలు ఖర్చు చేస్తోందని అన్నారు. అత్యధిక గురుకులాలను ఏర్పాటుచేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్కే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోస్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్టివి, జెడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్రావు, తుం నాగార్జున్రెడ్డి, పేర్వాల జంగారెడ్డి, ముత్యాల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే రవీంద్రకుమార్


దేవరకొండ,ఫిబ్రవరి,24ప్రభాతవార్త:



ఉచిత వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని నార్కెట్పల్లి కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉచిత వైద్య శిభిరాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, వైస్ చైర్మన్ రహత్ అలీ, రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, పొన్నబోయిన సైదులు,ముడవత్ జయప్రకాష్ ,తౌఫిక్ ఖాద్రి,తాటిశెట్టి నరసింహ,చంద్రమౌళి, దామోదర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డులో పట్టణ ప్రగతి మున్సిపల్ సాధారణ నిధులు 19.3లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. 17వ వార్డులోని ఈద్గా కాలనీ హైటెక్ సిటీలో 4లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణంకు పనులను కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సెలర్లు కొలిపాక శ్రీనివాస్, కొలిపాక సంధ్య చిరంజీవి, కొలిపాక నర్సయ్య, కొలిపాక సంపత్, రాజేశం, శంకర్, మొగిలి, తిరుపతి, రమేష్, రాము, శివ, నర్సయ్య, శ్రీనివాస్, సంజీవ్, సతీష్, సుధాకర్, రాంప్రసాద్, శంకర్, తాళ్ల కల్యాణ్, మున్సిపల్ అధికారులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలల రక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

*బీబీనగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

బాలల రక్షణ, వారి హక్కుల పట్ల తల్లిదండ్రులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు స్నేహిత రెండో విడత అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సభలో స్నేహిత కార్యక్రమాల లక్ష్యాన్ని వి వరించారు. బాలల హక్కులను కాపాడడము, వారి సంరక్షణ, బాద్యతల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కలిగించేందుకు గాను గత సం.రం జులై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో స్నేహిత మొదటి విడత కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో జిల్లాలో మొత్తం 26 టీములను ఏర్పాటు చేసి మొత్తం 17 మండలాల్లో 271 పాఠశాలల్లో ఆరవ తగరతి నుంచి 10వ తరగతి విద్యార్థులు 43 వేల మందికి, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందని, సురక్షితమైన బాల్యంపై లింగసమానత్వం, ఆడ పిల్లల రక్షణ, హింస ప్రభావం, పిల్లల విద్య, రక్షణ, చర్యలు, సంరక్షిత ఇంటర్నెట్ వినియోగం, పిల్లల లైంగిక వేధింపుల నివారణ, పోక్సో చట్టం, జీవన నైపుణ్యాలు, స్వీయ రక్షణ, శరీర సానుకూలత, పిల్లల అక్రమ రవాణా, బాల కార్మిక నిరోధక చర్యలు, చైల్డ్ సైకాలజీ, పాజిటీవ్ పేరెంటింగ్, మంచి స్పర్శ, చెడు, స్పర్శ వంటి పది అంశాల పట్ల ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రుల






భాగస్వామ్యంతో విజయవంతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందు కోసం 17 మండలాల్లో 42 టీముల ఏర్పాటుతో 251 ప్రాథమిక పాఠశాలల్లోని 17,058 మంది 1వ తరగతది నుంచి ఐదో తరగతి చదివే బాలలకు ఐదు అంశాలల్లో మంచి స్పర్ష చెడు, స్పర్ష, విద్య ప్రాముక్యత, పరిసరాలపై అవగాహ, ఇంటర్నెట్ దుర్వినియోగం, ఆరోగ్యకర అలవాట్లు, భౌతిక వ్యాయామం వంటి అంశాలపై విఫులంగా చెప్పడం జరుగుతుందని, ప్రజా ప్రతనిధుల సహకారంతో స్నేహిత రెండో విడత కార్యక్రమాన్ని పూర్తి చేసాతమన్నారు. ఇప్పటి వరకు 145 పాఠశాలల్లో 10,400 మంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యర్కమాలు నిర్వహించినట్లు తెలిపారు. బాలలపై హింస, వేధింపులు లాంటి సంఘటనలకు గురి కాకుండా, బాలలకు పౌష్టికాహార ప్రాముఖ్యత, విద్య యొక్క ప్రాముఖ్యతలపై అవగాహన కల్పిస్తూ పిల్లలు తమను తాము స్వతహాగా రక్షించుకునే మార్గాలను విడమరచి అవగాహన కల్పిస్తున్నట్లు విద్యార్థులు తమకేమైనా సమస్యలు ఎదురైతే తల్లిదండ్రులకు గానీ, ఉపాధ్యాయులకు గానీ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్‌కు తెలియపర్చాలని సూచించారు. అదే విధంగా తల్లిదండ్రులు తమ పిల్లల రక్షణ కొరకు తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. యాదాద్రి జోన్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థుల భద్రత పట్ల పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుందని, పిల్లల హక్కులను కాపాడడంలో ముందుంటామని తెలిపారు. పిల్లలు ధైర్యంగా ఉండాలని, భయపడకుండా తమకు ఏదైనా జరిగితే వెంటనే 100 నెంబర్‌కు డయల్ చేసి చెప్పాలన్నారు. ప్రతి రోజు వ్యాయామం చేయాలని, తద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా అవతారని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల పూర్తి జాగ్రత్తగా ఉండలాన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ జిల్లాలో బాలల సంరక్షణ కోసం స్నేహిత కార్యక్రమాన్ని చేపట్టి ప్రజా ప్రతినిధుల సహకారంతో సమాజంలో బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి నిరోధానికి తీసుకోవాల్సి న జాగ్రత్తల పట్ల విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామని, బాలల రక్షణ, హక్కులను సంరక్షిస్తే మంచి సమాజం నిర్మితమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, తహశీల్దార్ అశోక్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, కలెక్టరేట్ సూపరిండెంట్ నాగలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి సైదులు, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులున్నారు.

# దళిత బంధు దేశానికే ఆదర్శం :ఎమ్మెల్యే బాస్కర్‌రావు

*అడవిదేవులపల్లి,ఫిబ్రవరి,24ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా దళితుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృసి చేస్తుందని, దళిత బంధు దేశానికే ఆదర్శంగా నిలిచిందని మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమోతు బాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 11మంది లబ్దిదారులకు నాన్‌ట్రాన్స్‌పోర్టు విభాగం కింద మంజూరైన ధళిత బంధు యూనిట్లను ఎంపిపి బాలాజి నాయక్ ,జెడ్‌పిటిసి కుర్ర సేవ్య, మాజి ఎంపిపి కూరాకుల మంగమ్మ , అధికారులు , ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. అదేవిదంగా మండల కేంద్రంలో రవాణావిభాగంలో 12మంది లబ్దిదారులకు దళిత బంధు కింద మంజూరైన 10 ట్రాక్టర్ ట్రాలీలను , 2కార్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళిత బంధు పథకం రానివారు నిరాశపడవద్దని ప్రతి ఇంటికి ఈ పథకం అందేలా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడినాక





అన్నివర్గాలవారికి న్యాయం చేయాలని వారు అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారని అన్నారు. అడవిదేవులపల్లి కొత్త మండలం కావాలని మండల ప్రజల ఆకాంక్షమేరకు మండల ఏర్పాటుకు కృషి చేశామని తెలిపారు.దేశంలో ఎక్కడా లేనివిదంగా రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. సమాజంలో వెనుకబడిన ధళితుల పేదరికాన్ని తొలగించి వారి ఆర్థికాభి వృద్ధికి తోడ్పాటు ఇవ్వడం కోసమే దళిత బంధు ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కూరాకుల మల్లేశ్వరి గోపినాథ్, ఎమ్మార్వో రఘు, ఎంపిడివో మసూద్ షరీఫ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు చినరామయ్య, ప్రధాన కార్యదరినశధ కుర్ర శ్రీను, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొతనత మర్రెడ్డి , సర్పంచులు కుర్ర ఫకీరా, కొమ్ముల కొండలు,బీమ్లా నాయక్; బొమ్మరవోయిన నాగేంద్ర, రామా రావు, పెరుమాళ్ల శ్రీనివాస్, కుర్ర సుజాత, బాలు నాయక్, ఉపసర్పంచ్ కోశబోయిన కొండలు, గ్రామ అధ్యక్షులు బండి వెంకటేశ్వర్లు, ఎంపి టిసిలు, మెంబర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు , తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



ఎయిడ్స్ రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలని సర్పంచు బక్క స్వప్న శ్రీనాథ్ అన్నారు. చిన్నకొండూరు గ్రామంలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు తెంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో జిల్లా నియంత్రణ సంస్థ ఆద్వర్యంలో చైల్డ్‌ఫాండ్ ఇండియా సంస్థ ద్వారా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, యువకులకు హెచ్‌ఐవి, టిబి, ఎస్‌టిఐలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఐవి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సర్పంచు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్, వైద్య అధికారులు, సిబ్బంది, డిఆర్‌పి భిక్షమయ్య, సూపర్‌వైజర్ జయకుమార్, లింక్ వర్కర్లు బాతరాజు భాగ్యలక్ష్మీ్మ, ఒంటెద్దు బాలజ్యోతి తదితరులున్నారు.

# జిల్లా స్థాయి నైబర్హుడ్ యూత్ పార్లమెంట్

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :*

స్థానిక మహాత్మా గాంధీ యూనివర్సిటీ, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువకేంద్రం నల్లగొండ మరియు ఎస్‌ఎస్‌ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జి20, మిషన్ లైఫ్, ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ 2023పై యువతకు అవగాహన సదస్సు కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంజి యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య చోల్లేటి గోపాల్‌రెడ్డి హజరయ్యారు. వారు వసుదైవ కుటుంబం అనే అంశంపై భారతదేశం జి20 ప్రాతినిధ్యం వహించడం చాలా గర్వకారణమని చెప్పారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా యూనివర్సిటి రిజిస్ట్రార్ ఆచార్య టి కృష్ణరావ్, ఓఎస్డిటు వీసి ఆచార్య రవి అలువాల, ఎక్సైజ్ ఎస్ఐ వి.రోజా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ మద్దులేటి పసుపుల, గాంధీ గ్లోబల్ ఫౌండేషన్ సభ్యులు శ్రీ రాజేంద్రరెడ్డి హాజరయ్యారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మద్దులేటి పసుపుల జి20 విశిష్టతను వివరించారు. మరియు వై20 యొక్క ముఖ్య



ఉద్దేశం ఈ దేశంలో ఉండే యువత పాలిసి మేకింగ్‌లో రాష్ట్ర ప్రభుత్వం గాని కేంద్ర ప్రభుత్వం గాని యువత భాగస్వామ్యం ఏవిధంగా ఉండాలి వాళ్ళ యొక్క పాత్ర గురించి చెప్పడం జరిగింది. యూత్ ఇన్ లేజిస్లేచర్ అండ్ పాలిటిక్స్ ప్రభుత్వం పాలన మరియు పథకాల రూపకల్పనలో యువతపాత్ర ఏవిధంగా ఉండాలి, సంక్షేమ పథకాలు అనేక సామాజిక కార్యక్రమాలు అనేక సంస్కృతిక కార్యక్రమాలు ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్ళాలి. ఈరోజు భారతదేశ అభివృద్ధికి పాటుపడవలసిన ప్రధాన కర్తవ్యంగా యువత గుర్తించుకోవాలని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. రాజేంద్రరెడ్డి మాట్లాడుతూ పర్యవరణాన్ని కాపాడటానికి శాశ్వత పరిష్కారంగా లైఫ్ (లైఫ్‌స్టైల్ ఫర్ ది ఎన్విరాన్మెంట్) కార్యక్రమాన్ని ఐక్యరాజ్య సమితి జనరల్ సెక్రటరీ చేతుల మీదుగా భారత ప్రధాని ప్రారంభింపజేశారని చెప్పారు సిరిధాన్యాలను ఆహారంలో భాగస్వామ్యం చేసుకోవడం వలన అనారోగ్య సమస్యలకు ఉపశమనంతో పాటు ఆరోగ్యంగా ఉంటారు, ఆరోగ్యంతో పాటు జీవవైవిధ్యము, పర్యావరణ కాపాడబడుతుంది. ఈ సంవత్సరం సిరిధాన్యాల వినియోగానికి విశేష కృషి చేస్తున్న డాక్టర్ ఖాదర్ వలి పద్మశ్రీ అవార్డును ఇవ్వడం జరిగింది. అలాగే మిషన్ లైఫ్‌లో యువకులు పాలుపంచుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అవ్వడంతో పాటు సుస్థిర ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. శ్రీ టి.కృష్ణరావ్ మాట్లాడుతూ యువత ఇలాంటి అవగాహన సదస్సులను ఉపయోగించుకోవాలని ప్రోత్సహించారు. ఎక్సైజ్ ఎస్ఐ వి. రోజా యువత ఎటువంటి పరిస్థితిలోనైనా మత్తు పదార్థాలను, మాదక ద్రవ్యాలను దరిచేరనివ్వొద్దని కోరారు. సాంస్కృతిక కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన యువతకు బహుమతులు మరియు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సదస్సులో నెహ్రూ యువ కేంద్ర అధికారి ప్రవీణ్ సింగ్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వాలంటీర్లు దేవేందర్, చందు, కొండా నాయక్, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలి

**పోడు భూముల పట్టా పాస్ పుస్తకాల ముద్రించి పంపిణీ సన్నద్ధం కావాలి**

**ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు కృషి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**






*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :*

ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని, యుద్ధ ప్రాతిపదికన పని చేసి సకాలంలో పనులు పూర్తి కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైద్రాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పురపాలన పట్టణ అభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండు పడకల గదుల నిర్మాణం 58,59,76 ప్రభుత్వ జీవోల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, పోడు భూములు, ఆయిల్ పామ్ సాగుపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పట్టాలు లేకుండా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది గ్రామకంఠం, శిఖం, వక్ఫ్, దేవాదాయ భూములు మొదలగు వివరాలను ప్రొఫార్మా 1 ప్రకారం సేకరించామని, సదరు భూమి క్రమబద్ధీకరణ చేసేందుకు గల అవకాశం, ప్రతిపాదిక, అనుసరించాల్సిన విధానంపై నివేదిక తయారు చేయాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58,59 ప్రకారం ప్రభుత్వ భూములు, గ్రామకంఠం, ఆబాది మొదలగు కారణాల వల్ల హోల్డ్‌లో పెట్టిన దరఖాస్తులు మరోసారి పరిశీలించాలని, ప్రొఫార్మా 1 ప్రకారం సేకరించిన సమాచారం, సదరు దరఖాస్తులను సరిచూసుకొని నిర్ణయం తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు అధికారులను సిఎస్ అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 25 పనిదినాలలో 51.87లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించామని, జిల్లాలకు చేరే ప్రిస్కైబ్డ్ కళ్ళద్దాల పంపిణీని పూర్తి చేసి వివరాలు ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన క్వాలిటి కంట్రోల్ బృందాలు విస్తృతంగా పర్యటించి కంటి వెలుగు శిబిరాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వేసవి దృష్ట్యా క్యాంపుల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ సూచించారు. రాష్ట్రంలో జిహెచ్ఎంసి మినహాయించి పట్టణాలలో నిర్మాణం పూర్తి చేసిన డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల కోసం లబ్దిదారుల ఎంపిక చేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్‌లు ప్రత్యేక చొరవ తీసుకొని త్వరితగతిన లబ్దిదారుల ఎంపిక చేసి వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ ప్రక్రియను మరోవారం, పది రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58 ప్రకారం అర్హత సాధించిన దరఖాస్తులను పట్టా సర్టిఫికేట్‌లు సిద్దం చేసామని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు సమయం తీసుకొని వెంటనే పంపిణి పూర్తి చేయాలని సిఎస్ ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వు 59 ప్రకారం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని అన్నారు. అర్హులుగా గుర్తించిన దరఖాస్తులను నుంచి క్రమబద్దికరణ రుసుము విడతల వారిగా వసూలు చేయాలని, మొదటి విడత సేకరణకు చర్యలు తీసుకోవాలని రుసుము పూర్తి స్థాయిలో చెల్లించిన దరఖాస్తులు, పట్టాలను స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో పంపిణీ చేయాలన్నారు. జీవో 59కు సంబంధించిన రుసుము 3 విడతలు ఒకేసారి చెల్లిస్తే 5శాతం డిస్కౌంట్ ఉంటుందని మార్చి చివరి నాటికి పూర్తి స్థాయిలో చెల్లింపులు సేకరించి పట్టాల పంపిణీ పూర్తి కావాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 76 కింద అధికారులు పెండింగ్ దరఖాస్తుల స్క్రూటినీ 3రోజుల్లో పూర్తి చేయాలని, త్వరితగతిన రుసుము వసూలు చేసి మార్చి 20 నాటికి పట్టాల పంపిణీ పూర్తి చేయాలని సిఎస్ అన్నారు. పోడు భూములు పంపిణీ సంబంధించిన జిల్లా స్థాయికమిటి వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లాలో ఆమోదించిన పోడు పట్టా వివరాలను డౌన్‌లోడ్ చేసి ఒకసారి చూసుకొని పట్టా పాస్ పుస్తకాలు ముద్రణ చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు కింద ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను మార్చిలోగా పూర్తి చేయాలని, జిల్లాలో ఎంపిక చేసిన భూములలో వెంటనే ఆయిల్ పామ్ మొక్కలు నాటాలని, సంబంధిత భూముల డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణకు హరితహారం క్రింద వచ్చే సీజన్‌లో నాటే మొక్కలు స్థానికంగా నర్సరీనుంచి సిద్దం చేసుకోవాలని, దీనికి సంబంధించిన అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని సిఎస్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, అధనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, భాస్కర్‌రావు, డిఎఫ్ఓ బాస్కర్‌రావు, జిల్లా ఉద్యానవనాధికారి సంగీత లక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రజావ్యతిరేక విధానాలు : బిజెపి

*కట్టంగూర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త*



తెలంగాణలో సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్‌లు విమర్శించారు. మండలకేంద్రమైన కట్టంగూర్,కురుమర్తి గ్రామాల్లో వేర్వేరుగా జరిగిన బిజెపి శక్తికేంద్రం బూత్‌ల సమావేశాలకు వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో యువతకు ఉద్యోగాలను కల్పించడంలో ఘోరంగా విఫలమైనారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామాలను పూర్తిగా విస్మరించారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆపార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అవినీతిరహిత పాలనకు ప్రజలు మోదీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ కట్టంగూర్ మండల అధ్యక్షులు నూకల సుధాకర్‌రెడ్డి,పాదూరి వెంకట్‌రెడ్డి,మారం శేఖర్‌రెడ్డి,కోమటి భాస్కర్, పసుల సైదులు, బొడ్డుపల్లి అంజిబాబు, శ్రీను, కత్తుల హనుమంతు,చౌగోని అనిల్, ఒరుగంటి హరిబాబు,తండు సైదులు,బసవోజు వినోద్,వెంకన్న ముప్పిడి నాగరాజు, గద్దపాటి శంకర్,నంద్యాల సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.

## స్నేహిత ఫేజ్-2 కార్యక్రమాన్ని సమర్ధవంతా చేపట్టాలి

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలోని ప్రాధమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు స్నేహిత ఫేజ్-2 కార్యక్రమన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిడిఓ రాములు, సర్పంచు సుర్వి యాదయ్యగౌడ్‌లు



హాజరై మాట్లాడుతూ చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, మంచిగా చదువుకోవాలని, ఆరోగ్యంగా పోషక పదార్ధాలు ఉన్న ఆహార పదార్ధాలు తీసుకోవాలని, పరిశుభ్రంగా ఉండాలని, చెడు మాట్లాడకూదని, అబద్దాలు ఆడరాదని, గౌరవంగా నడుచుకోవాలని, మాతృభాషపై మమకారం ఉండాలని, ఆడ పిల్లలపై చిన్నచూపు చూడరాదని, పురుషులతో సమానంగా విద్య అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ నిర్మల, పంచాయతీ కార్యదర్శి దశరథ, ఎఇఓ వెన్నెల, అంగన్‌వాడి టీచర్ మాధవి, విజయ, ప్రేమలత, పాఠశాల హెచ్‌ఎం విఖుల, ఆవా వర్కర్లు సుర్వి లావణ్య తదితరులున్నారు.

## డిండి ఎస్ఐగా దేరంగుల సైదులు

*డిండి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



డిండి నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా దేరంగుల సైదులు శుక్రవారం పదవీబాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన సురేష్‌ను జిల్లా ఎస్పీ విఆర్‌కు అటాచ్ చేయడంతో నల్లగొండ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న దేరంగుల సైదులును డిండి ఎస్ఐగా నియమించడంతో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణే ముఖ్యమని, అందుకు అన్ని రాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలు సహకరించాలన్నారు. హైవేపై ప్రమాదాలు జరుగకుండా గస్తీని, పెట్రోలింగ్ వాహనాలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మైనర్లకు వాహనాలను ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. మద్యంతాగి వాహనాలను నడిపితే చట్టపరమైన శిక్షలు తప్పవన్నారు.

## అంకిరెడ్డిగూడెంలో 'దివీస్' ఉచిత వైద్య శిబిరం

*చౌటుప్పల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెంలోని ప్రభుత్వ పాఠశాలల్లో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచు ముద్దం సుమిత్ర, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్యలు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం డా॥ శశిధర్ ఆద్వర్యంలో వైద్య బృందం 178 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంటకరాజు, జి.వెంకటేశ్వర్లు, యు.వంశీకృష్ణ తదితరులున్నారు.

## బూతు స్థాయిలో బిజెపిని మరింత బలోపేతం చేయాలి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*

గ్రామీణ స్థాయిల్లోని బూతుల్లో విరివిగా శక్తి కేంద్రాల సమావేశాలను ఏర్పాటు చేస్తూ బిజెపిని మరింత బలోపేతం చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా॥ప్రకాష్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లోని భరత్‌నగర్ కాలనీలోని బూత్ నెం. 35,36 కేంద్రాల్లో గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన శక్తి కేంద్రాల సమావేశాల్లో ఆయన శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. కేసిఆర్ అనుసరిస్తున్న ప్రజా ప్రతిరేక విధానాలను ప్రజలకు వివరించి బిజెపిని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధ్యక్షులు ఊడుగు వెంకటేశం, రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, తడక సురేఖ, మారగోని గణేష్, మలిగె శ్రీశైలం, రవి, రాజపేట అశోక్, కాసుల వెంకటేశం, బుడ్డ సురేష్, ఎలమోని ముత్యాలు, పాశం రామరాజు, పాశం భరత్, మలిగె దేవేందర్, మలిగె మహేష్, నాగరాజు, బాతరాజు గణేష్ తదితరులున్నారు.



# మంచి నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు శేపూరి రవీందర్ హామీ

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)

గ్రామాల్లో తాగు నీటి సమస్యల పరిష్కారమే లక్ష్యమని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు శేపూరి రవీందర్ అన్నారు. మండలంలోని వనిపాకల గ్రామంలో తాగడానికి మంచి నీరు లేక సతమతమవుతున్న పలువురు గ్రామస్తులు, మహిళలు ఆయనను కలిసి తమ సమస్యలను విన్నవించారు. సానుకూలంగా విన్న రవీందర్ వెంటనే స్పందించి తన డబ్బులతో గ్రామంలోని ప్రజల సౌకర్యార్థం మంచి నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఆ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లోని ప్రజలకు మంచి నీరు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎద్దేవా చేశారు. నాటి ఎన్నికల సమయంలో సీఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలాయని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు,



మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ, నాయకులు పీకే వెంకన్న, అనిల్, అశోక్, లింగస్వామి, శ్రీనివాస్, గోపాల్, నర్సింహ, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు గొప్ప కార్యక్రమం

శాలిగౌరారం, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భైరవునిబండ గ్రామ సర్పంచ్ దండం రేణుక అశోక్‌రెడ్డి అన్నారు. గ్రామపంచాయితీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి వెంకన్నతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కంటి సమస్యలున్న వారు ఈ కార్యక్రమంలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కంటి వెలుగు శిబిరంలో ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 12 రోజుల పాటు శిబిరాన్ని



నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అమరుడు సూర పెద్ద నరసింహకు కడసారి వీడ్కోలు

మునుగోడు, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)

కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు సూర పెద్ద నరసింహ మరణం పార్టీకి తీరని లోటని ధర్మభిక్షం, నారాయణరావు శిష్యత్వంలో గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుగూరి నరసింహ, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను అన్నారు. శుక్రవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో నరసింహ పార్థీవ దేహానికి జిల్లా కౌన్సిల్ సభ్యులు బి. లాలు, సిపిఐ సీనియర్ నాయకులు మల్లారెడ్డితో కలిసి కమ్యూనిస్టు పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీలో సీనియర్ నాయకులుగా కొనసాగుతూ పార్టీ బలోపేతానికి ఎంతగానో తన వంతు కృషి చేశారని కొనియాడారు. నరసింహ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఒక్కంటి



వెంకటేశ్వరరావు, మోగుదాల యాదయ్య, సూర వెంకన్న, కాంగ్రెస్ నాయకులు దాము లింగయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

మునుగోడు, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)



రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుర్రం సత్యం అన్నారు. శుక్రవారం మండలంలోని రావిగూడెంలో ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా అందించిన బిపి, షుగర్ కిట్‌లను ఆయన పంపిణీ చేసి మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణ కోసం ప్రభుత్వం కెసిఆర్ కిట్, కంటి వెలుగు వంటి అనేక ఉచిత వైద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వమని కొనియాడారు. ఆరోగ్యం పట్ల ప్రజలంతా కూడా వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తిరుమల్, రమాదేవి, ధనమ్మ, లక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# -పేదలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):



మండలం పాములపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ యాతం లక్ష్మీనరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు, కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ యాతం లక్ష్మీనరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం గ్రామంలోని నిరుపేదలకు అవసరమైన బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పండ్లు, గుడ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు నార్కొటిక్ డాగ్ డాగ్ పేరు రోలెక్స్

సూర్యాపేట, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త):



అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయి, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలు గుర్తించి పట్టుబడి చేయడానికి జిల్లాకు నార్కోటిక్ డాగ్‌ను కేటాయించడం జరిగినది. ఈ రోలెక్స్ ఎలా పనిచేస్తున్నది అనే దానికిపై డాగ్ హ్యాండిలర్ నిర్వహించిన రిహార్సల్ లో భాగంగా బ్యాగ్స్‌లలో, బస్సులో, భూమిలో, మనిషి వద్ద దాచి ఉంచిన గంజాయిని డాగ్ గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు అలాంటి వాటి రవాణాను నివారించడానికి జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టమైన చర్యలు తీసుకుంది. డాగ్ రోలెక్స్ గంజాయితీ గుర్తించడం అభినందనీయం అని ఎస్పీ అన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీలు నాగభూషణం, రవి, వెంకటేశ్వరరెడ్డి, సీఐ శ్రీనివాస్, సోమ్ నారాయణసింగ్, ఆంజనేయులు, ప్రసాద్, గౌరి నాయుడు, ఆర్ఐలు శ్రీనివాసరావు, శ్రీనివాస్, గోవిందరావు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది ఉన్నారు.

# నట్టల నివారణ మందుల పంపిణీ

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)



మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో గొర్రెలకు మరియు మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక సర్పంచ్ మల్గ బాలకృష్ణ ప్రారంభించారు. గొర్రెలకు మేకలకు అందించే ఉచిత నట్టల మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో గోపాలమిత్ర భాస్కర్, మోటె మల్లయ్య, మోటె భిక్షం, శంకర్, మల్గ నర్సింహ్మా, బండ దశరథ, చీర వెంకన్న, ఆది చంద్రయ్య, కడగంచి ఐలయ్య, కంకల సతీష్, చీర యుగేందర్, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల నిర్మాణ పనుల పరిశీలన

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఇటీవలి నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమికోన్నత పాఠశాల భవనాన్ని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య నాయకులతో కలిసి పరిశీలించారు. పనులను నాణ్యవంతంగా పూర్తి చేయాలని, విద్యార్థుల భవిష్యత్తుకు ఈ నిర్మాణం పునాది అని ఆయన అన్నారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ నాయకులు బొడిగె స్వామి, మోదుగు శేఖర్ రెడ్డి, కొంపల్లి సైదులు, బింగి శ్రీనివాస్, చిరుమర్తి ఉపేందర్, సోమనబోయిన స్వామి, మధు, చిరుమర్తి రవి, సోమనబోయిన మధు, విశ్వనాథుల గణేష్, బొప్పని జాని తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలకు సోకే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

తుంగతుర్తి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



గొర్రెలకు మేకలకు సోకే వ్యాధులపై గొర్రెల పెంపకం దారులకు సరైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా పశువైద్యాదికారి శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో నిర్వహిస్తున్న నట్టల నివారణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులతో మాట్లాడారు. గొర్రెలకు మేకలకు ప్రతి మూడు నెలలకు ఓసారి నట్టల నివారణ మందును తాపించడం వల్ల కడుపులో ఉన్న నట్టలు పడిపోయి అవి ఆరోగ్యంగా పెరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా 4500 గొర్రెలకు నట్టల నివారణ మందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడి రవిప్రసాద్, డాక్టర్ నరేష్, గొర్రెల మేకల సంఘం మండల అద్యక్షులు ప్రవీణ్, హరిప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మడ్డి అంజిబాబు

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



మండలంలోని చీదేళ్ల గ్రామానికి చెందిన మడ్డి అంజిబాబు తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. గురువారం పెన్‌పహాడ్‌లో జరిగిన సంఘం జిల్లా స్థాయి సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎంవి. రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తూ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు ఏలుగురి గోవింద్, జిల్లా కమిటీ సభ్యులు సహకారంతో ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

నూతనకల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ అత్తగారు మహేశ్వరం కోటమ్మ, చురకంటి రామిరెడ్డిల భౌతిక కాయానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వలమల్ల జయకర్, దేవి రెడ్డి నర్సి రెడ్డి, ఇమ్మిరెడ్డి మల్లారెడ్డి, కల్లాం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులు పంపిణీ

మోతె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



గొర్రెలకు, మేకలకు వ్యాదుల నివారణ కొరకు ప్రభుత్వం ఉచితంగా నట్టల మందును పంపిణీ చేస్తుందని గొర్రెల, మేకల పెంపకదారులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ యుగందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కరక్కాయల గూడెం గ్రామంలో గొర్రెలకు, మేకలకు మండల పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నట్టల నివారణ మందు ద్వారా మూగజీవాలలో వ్యాది నిరోధన శక్తి పెరుగుతుందని తద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సిబ్బంది, రామకృష్ణారెడ్డి, నరేష్, అరుణ, మల్లయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం అందజేత

నూతనకల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన గిలకత్తుల అయోధ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువుకు పుస్తె, మెట్టెలు బహుకరణ

నూతనకల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



నిరుపేద కుటుంబానికి చెందిన వదువు వివాహానికి హాజరవడంతో పాటు పుస్తె, మెట్టెలు ఇచ్చి ఆదుకున్న ఘనత రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్నారెడ్డి వివేక్‌రెడ్డికి దక్కింది. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన పెరుమాళ్ల శ్రీనివాస్ నవ్యల వివాహనానికి హాజరై వారిని ఆశీర్వదించారు. అనంతరం వారికి 50 వేల ఆర్థీక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్‌రావు, పసుల యాదగిరి, చిప్పలపల్లి సందీప్, గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమిత్రలకు కనీస వేతనం అమలు చేయాలి

మర్రిగూడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

వైద్య ఆరోగ్యశాఖ గత 15 సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్రలకు తమకు హోదాకు తగినట్లు సరైన కేడర్ కల్పించి కనీస వేతనం అమలు చేసి తమ కుటుంబాలను ఆదుకోవాలని, తమ కుటుంబాలను ఆదుకోవాలని ఆరోగ్యమిత్రల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేక ఇటీవల కొంత మంది ఆరోగ్యమిత్రలు ఆత్మహత్యలు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి పరిహారం ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీతో పాటు ఈహెచ్‌ఎస్, ఆయుష్మాన్ భారత్‌తో పాటు ఈ కేవైసీ పని కూడా తమతోనే చేపిస్తున్నారని అందుకు సంబంధించి కనీస సౌకర్యాలు కూడా ప్రభుత ్వం కల్పించడం లేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఆరోగ్య మిత్రలందరినీ స్కిల్డ్ ఎంప్లాయీస్‌గా గుర్తించాలని కోరారు.

## బిఎస్పీ రాజకీయ చైతన్య సమావేశం

చిట్యాల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

బిఎస్పీ రాజకీయ చైతన్య సమావేశం శనివారం బిఆర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీ రాంజీ గౌతమ్, బిఎస్పీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మంద ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతారని తెలిపారు.

## ఆయుష్మాన్ భారత్ పేదలకు వరం

శాలిగౌరారం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకం పేదలకు వరమని బైరవునిబండ గ్రామ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బైరవునిబండ గ్రామంలో ఉచిత ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయుష్మాన్ కార్డు ద్వారా వివిధ రకాల వ్యాధులకు చికిత్స పొందే అవకాశం ఉందన్నారు. దీనికి తెల్లరేషన్‌కార్డుదారులు, ఆయుష్మాన్ భారత్ జాబితాలో పేరున్న వారి ఫోన్ నెంబర్ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

శాలిగౌరారం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శనివారం మండలంలోని వల్లాల గ్రామంలోని శంభు లింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొంటారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇంచార్జి ఎంపీఓగా చెరుకుపల్లి జానయ్య

పెన్‌పహాడ్, పిబ్రవరి 24, ప్రభాతవార్త:



మండలంలో గత కొంతకాలంగా ఏపీఓగా విధులు నిర్వహిస్తున్న నరేష్ వ్యక్తిగత కారణాలతో సెలవుల్లోకి వేళ్లడంతో ముకుసకుంట పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న చెరుకుపల్లి జానయ్యకు ఇంచార్జి ఎంపీఓగా భాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా జానయ్య మా ట్లాడుతూ విధులు సక్రమంగా నిర్వహి స్తామన్నారు. ఆయనకు మండల పంచాయితీ కార్యదర్శులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

సిద్దిపేట జిల్లా పొన్నాల గ్రామంలో శుక్రవారం దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ధార్మిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి పాల్గొని దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని దత్తాత్రేయ స్వామి సూక్తులు అనుసరణీయం అని, దత్తాత్రేయ దేవాలయం అత్యంత అధ్భుతంగా నిర్మించిన నిర్వాహకులను అభినందించారు. దత్తాత్రేయ దేవాలయం భక్త బృందం ఆధ్వర్యంలో వంగపలిల ఆంజనేయ స్వామికి శాలువాతో ఘన సన్మానం చేసే తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మోహన కృష్ణ, అర్చకులు అల్లం సాయిలు,



గౌరిపెట్టి ఆంజనేయులు, గరిపల్లి గౌరి శంకర, మౌన స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోదాముల్లో నిల్వ ఉంచిన గన్ని బ్యాగ్స్ (గోనె సంచులు) మాయం చేసి కావాలనే అగ్ని ప్రమాదం చేసినట్లు అనుమానం వ్యక్తం: దైద రవీందర్

తేపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

ఈరోజు కేతేపల్లిలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో గుడివాడ ఇప్పలగూడెం నిల్వ ఉన్న గన్ని బ్యాగ్స్ (గోనె బస్తాలు) కాలిపోయిన ఘటనలో రాజకీయ కుట్ర ఉన్నట్టు, కొత్త బస్తాల బెల్స్ మాయం చేసి కావాలనే కొన్ని బస్తాలు నిప్పు పెట్టినట్టు కాంగ్రెస్ పార్టీ అనుమానం వ్యక్తం చేస్తుంది మాకు రైతులకు, ప్రజలకు ఉన్న అనుమానాలు ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగితే స్థానిక ఎమ్మెల్యే కానీ, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కానీ సందర్శించకపోవటంతో మతలబు ఏమిటి. 5,65,000 గన్ని బ్యాగ్స్ లాట్‌లో 500బస్తాలకు ఒక బేల్ చొప్పున ఇనుప పట్టిలతో సీల్ చేసి ఉంటాయి. ఈ లెక్క ప్రకారం బస్తాలు కాలిపోయిన దాదాపు 2244 ఇనుప పట్టీలు ఉండాలి. పోలీసులు వీటిని రకవరీ చేశారా? ఈ గోదాముల్లో కరెంటు కనెక్షన్ లేదు కాబట్టి షాట్ సర్క్యూట్ అయి ప్రమాదం జరిగే ఆస్కారమే లేదు కదా మరి నిప్పు ఎలా వచ్చింది? ఈ ప్రమాదంలో రూ. 5కోట్ల నష్టం వచ్చినట్లు అంచనా దీనికి బాధ్యత ఎవరిది? గోదాము దగ్గర సెక్యూరిటీ లేని సమయంలోనే అగ్ని ప్రమాదం ఎలా జరిగింది? రైతులకు, ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి పలు అనుమానాలు ఉన్నాయి. మా అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై ఉన్నది. పోలీసులు, సివిల్‌సప్లై కమీషనర్, వ్యవసాయ మార్కెట్‌శాఖ వారు బేల్స్‌కు



సీల్‌చేసిన 2244 ఇనుప పట్టీల లెక్క తేల్చాలి. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ దైద రవీందర్, కేతేపల్లి పిఏసిఎస్ చైర్మన్ బొళ్ళ వెంకట్‌రెడ్డి, యంపిపి పెరుమాళ్ళ శేఖర్, కాంగ్రెస్ పార్టీ కేతేపల్లి మండల అధ్యక్షుడు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్, మాజి సింగిల్‌విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కప్పల సైదులు, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్, యండి. యూసుఫ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

## ప్రీ మెట్రిక్ ఉపకారవేతనాలకు ధరఖాస్తు చేసుకోవాలి

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:

ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలకై ప్రభుత్వ , ఎయిడెడ్ పాఠశాలలో చదివే ఎస్సీ విద్యార్థులు ధరకాస్తు చేసుకోవాలని షెడ్యూల్ట్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా జూనియర్ సహాయకులు రంగరాజు శ్రీనివాస్‌రావు తెలిపారు. శుక్రవారం కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ , ఎయిడెడ్ పాఠశాలలో 5వ తరగతినుండి 10వ తరగతివరకు చదువుతున్న ఎస్సీ విద్యార్థులు ఇందుకు అర్హులని అన్నారు. 5వ తరగతినుండి 8వ తరగతి చదివే విద్యార్థులకు సంవత్సరానికి బాలురకు వెయ్యి రూపాయలు, బాలికలకు 15వందల రూపాయలు, అదేవింగా 9,10వ తరగతి చదివే విద్యార్థులకు(బాలబాలికలకు) 3వేల రూపాయల ఉపకారవేతనం ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.అర్హతగల విద్యార్థులు కుల , ఆదాయ ధృవీకరణ పత్రాలు, బ్యాంకు అకౌంట్,ఆధార్, రేషన్ కార్డులు,బోనఫైడ్, కలర్ పాస్‌పోర్టు ఫోటోతో , పాఠశాల హెచ్‌ఎం ధృవీకరణ పత్రంతో ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల



ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాసులు, కొర్ర లోక్య నాయక్, దేవకుమార్, లింగారెడ్డి, సైదానాయక్, నల్ల నర్సింహ, సీతారాం, నాగరాజు, పిజి నరసింహారావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బుద్ధవనం ఒక బౌద్ద ప్రపంచం

### -తమిళనాడు ఎంపి డాక్టర్ తోల్కాపియన్ తిరుమావాల్వన్

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

నాగార్జునసాగర్‌లో తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన బుద్ధవనం ఒక బౌద్ద ప్రపంచమని తాను ఇక్కడ గడిపిన ప్రతిక్షణం తనకు ఎంతో ప్రశాంతతను హాయిని కలిగించిందని తమిళనాడు ఎంపీ డాక్టర్ తోలా z పియన్ తిరుమావాళ్వన్ అన్నారు. శుక్రవారం నాడు బుద్ధవనం సందర్శించిన ఆయనకు బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆదేశాల మేరకు బుద్ధవనం సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుద్ధవనంలోని బుద్ధుని పాదాలు, బుద్ధచరిత వనం, జాతకవనం, ధ్యానవనం స్థూప పార్కులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాస్థూప నిర్మాణం తనను ఎంతగానో ఆకట్టుకుందని,



ప్రపంచం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు బుద్ధుని బోధనలే శరణ్యమని అన్నారు. ఆయనతో పాటు బుద్ధవనం పర్యవేక్షకులు నరసింహారావు, విష్ణు, బుద్ధవనం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రఘునాధపురం సంఘ భవనంలో వివాహ వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాధపురం శ్రీ వాసవి రఘునాధపురం ఆర్యవైశయ సంఘ భవనంలో శుక్రవారం ఆర్యవైశయ సంఘం నాయకులు బెజుగం లింగమూర్తి లావణ్య దంపతుల వివాహ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. రాజాపేట మండల ప్రధాన కార్యదరిశ ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు గందే శంకర్, గ్రామ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి పూలమాలలు వేసుకున్నారు. మిఠాయి పంపిణీ చేశారు.

## నమిల, చల్లూరు గ్రామాలలో స్నేహిత కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:



స్నేహిత ఫేస్-2 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నమిల చల్లూరు గ్రామాలలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్నేహిత టీం మెంబర్ పార్వతి గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ, న్యూట్రిషన్ అండ్ హెల్త్ హ్యాబిట్స్‌పై పిల్లలకు అవగాహన కల్పించారు. ఏవో మాధవి ఇంటర్నెట్ మిస్ యూస్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దేవిక మాట్లాడుతూ.. ఎడ్యుకేషన్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్లు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఉపాధ్యాయ బృందం, స్థానిక అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పార్టీ మారితేనే అభివృద్ధికి నిధులు ఇవ్వాలని రాజ్యాంగంలో రాసిపెట్టారా : బోళ్ళ వెంకట్‌రెడ్డి

కేతేపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

కేతేపల్లి మండలం కొప్పోలు గ్రామంలో సిసి రోడ్ల శంఖుస్థాపనల కోసం వచ్చిన సందర్భంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్థానికులతో మాట్లాడుతూ మీ ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్ మాతో కలిసి రమ్మంటే రావటం లేదు వచ్చి ఉంటే కేతేపల్లి మండలంలో అభివృద్ధి ఉరుకులు పెట్టించేవాడిని అని అనటం అంటే నేను నీతి తప్పి పార్టీ మారిన నువ్వు నీతిమాలిన పని చెయ్యి అంటున్నావు మేము అంత నీతిమాలిన పని చెయ్యము పార్టీ మారకుంటే అభివృద్ధికి నిధులు ఆపమని, ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులను ఏ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవద్దని వారిని అవమాన పర్చాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసి పెట్టారా మమ్ములను ఎంతో అవమానించావో నీకు తెలువదా మా ప్రాంత అభివృద్ధికోసం ఎక్కడికైనా వస్తాం కానీ పార్టీ మారి రావాలని నువ్వ ఆదేశించేది ఏందీ మేము పార్టీ మారలేదు. కాబట్టి అభివృద్ధి ఆపినావు సరే నువ్వు కండువా కప్పిన జెడ్పిటిసి,యంపిటిసి ఏరియాలో ఏమి అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్దమా అన్ని అన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి

చింతపల్లి,ఫిబ్రవరి24,(ప్రభాతవార్త):

ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, మల్లన్నస్వామి అనుగ్రహం పొందాలని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలకేంద్రంలోని నెల్వలపల్లి గ్రామంలో గల మల్లన్నస్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవ చింతనతో మానసి ప్రశాంతత లభిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందని ,సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణకోసం ముఖ్యమంత్రి కెసిఆర్ విశేష కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని 4,805 ఆలయాల ధూప,దీప నైవేద్యాలకోసం ప్రభుత్వం 6 వేల రూపాయల గౌరవవేతనం చెల్లిస్తుందని, నిత్య పూజలకోసం రూ.4వేలు అర్చకులకోసం కేటాయిస్తోందని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత దేవాలయాలకు పునర్వైభవం వచ్చిందని అన్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను , కామన్‌గుడ్ ఫండ్



నిధులతో ఇతర ఆలయాల జీర్ణోద్ధరణ, దేవాలయాల నిర్మాణ పనులు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్ర శేఖర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గునెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, యాదాద్రి ఎన్నా చైర్మన్ ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, సుమతిరెడ్డి కుంభం శ్రీశైలం,బురుగు రవి, అక్రమ్ యాదవ్, మాల్లొజు జగన్, బాదేపల్లి నిరంజన్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈశ్వరిబాయి వర్ధంతి

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి24,(ప్రభాతవార్త):

కొండమల్లేపల్లి పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈశ్వరిబాయి వర్ధంతి కార్యక్రమాన్ని ఆల్ ఇండియా సమతాసైనిక్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సమతాసైనిక్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు చిట్యాల గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఏకుల సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని సమతాసైనిక్ సభ్యులతో కలిసి ఈశ్వరిబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈశ్వరిబాయి అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి బడుగు బలహీన వర్గాల కోసం ఎంతగానో కృషిచేసిన మహనీయురాలు అని కొనియాడారు.వారి సేవలు మరువలేనివన్నారు.



అసమానతలు లేని సమాజంకోసం కృషి చేసి రెండు దఫాలుగా ప్రజాప్రతినిధులుగా సేవ చేశారని గుర్తు చేశారు.ఇలాంటి మహనీయులను ప్రజలు గుర్తెరిగి వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ ఉపాధ్యక్షులు యేకుల అంబేద్కర్, గుర్రంపూడ్ మండల అధ్యక్షుడు అందుగుల పరమేష్, దేవరకొండ మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, జిల్లా కోశాధికారి అంబికాశీను, గుమ్మడవెల్లి మాజి సర్పంచ్ అందుగుల రాములు, అనిల్ పాల్గొన్నారు.

# నిఘా నేత్రాల ఏర్పాటుతో నేరాలు నివారించబడుతాయి

## -మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి

మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)

నిఘా నేత్రాల ఏర్పాటు ద్వారా నేరాలు, ప్రమాదాలు నివారించబడుతాయని మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ ఒన్‌టౌన్ పోలీసులు సూచన మేరకు కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా హౌసింగ్‌బోర్డుకాలనీలో ఏర్పాటు చేసిన 9 సిసి కెమెరాలను సిఐ రాఘవేంద్రతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటుతో పూర్తి భద్రత, రక్షణ ఉంటుందన్నారు.కాలనీలో సిసి కెమెరాలు ఉండడంతో దొంగలు, ఇతర ఎలాంటి అవాంచిత సంఘటనలు చేసే వారు భయపడుతారన్నారు. మిర్యాలగూడ పట్టణంలో అన్ని కాలనీవాసులు సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో



శాంతిభద్రతల పరిరక్షణతో పాటు వైట్‌కాలర్ నేరాలు, మాధకద్రవ్యాల నియంత్రణ తదితర అసాంఘీక కార్యక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సుధీర్‌కుమార్, రిటైర్డ్ విఆర్‌ఓ వెంకటరమణ మంద సైదులు, వాడపల్లి మాజీ సర్పంచ్ గుప్త, దశరథ రామయ్య, రాంరెడ్డి , వెంకట్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య అరోగ్య సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలి

మిర్యాలగూడ రూరల్,ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త

ప్రభుత్వ డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఏరియా ఆసుపత్రి సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలోని పలు వార్డులను పరిశీలించి మౌళిక సదు పాయాలను, సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు మెరుగైన చికిత్స అందించాలని, సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాల న్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎట్టి పరిస్థితుల్లో బయట మందులు రాయుద్దన్నారు. ఆసుపత్రిలో మందులు కొరత ఉంటే



ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాన్నారు. అన్ని మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూపరింటెండెంట్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పుల్లారావు, శ్రీనివాస్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంపై తిరుగుబాటు తథ్యం

త్రిపురారం,ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త

రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో విసిగిపోయిన ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వంపై తిరుగుబాటు తథ్యమని బిజెపి నాగార్జునసాగర్ ఇంచార్జి డాక్టర్ రవికుమార్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని బెజ్జికల్ గ్రామంలో ప్రజాగోస-బిజెపి భరోసా కార్నల్ మీటింగ్‌ను శక్తి కేంద్రం ఇంచార్జి కిలారి సైదులుయాదవ్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్



బందారు ప్రసాద్, బూత్ అధ్యక్షులు బిక్షపతి, రాంబాబు, లోకేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాహనాలకు బహిరంగ వేలం: సిఐ నజీర్‌పాషా

మిర్యాలగూడ క్రైం,ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త

మిర్యాలగూడ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో జప్తు చేసిన రెండు ద్విచక్రవాహనాలు, ఒక కారు, రెండు ఆటోలకు ఈనెల 25న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ నజీర్‌పాషా తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రొహిబిషన్‌అండ్ ఎక్సైజ్ అధికారి, నల్లగొండ జిల్లా ఆదేశానుసారం మిర్యాలగూడ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఉదయం 11గంటలకు నిర్వహించే బహిరంగ వేలంలో ఆసక్తి గల వారు పాల్గొనాల్సిందిగా కోరారు

## దళితుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్,ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త



దళితులు సామాజిక, వెనుబాటును అధిగమించి ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ దళితుల అభ్యున్నతికి కొరకు దళిత బంధు పథకం ప్రవేశపెట్టిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రం దళితుల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మకంగా తెలంగాణ దళితబంధు పథకం ద్వారా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 25మంది లబ్దిదారులకు మంజూరైన నాన్ ట్రాన్స్‌పోర్టు యూనిట్లను శుక్రవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైతుబంధుసమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాలగూడ మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, డిసిఎంఎస్ జిల్లా వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి , జిల్లా రైతుబంధు సమితి సభ్యులు కుందూరు వీరకోటిరెడ్డి , ఎస్‌సి కార్పోరేషన్ నల్లగొండ ఇడి శ్రీనివాస్‌నాయక్, ఎంపిపిలు నూకల సరళహన్మంతరెడ్డి, బాలాజీనాయక్, నందిని రవితేజ, పుట్టల సునీతకృపయ్య, జడ్‌పిటిసి లలితహతీరాం, సేవ్యానాయక్, ఇరుగు మంగమ్మవెంకటయ్య, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, మైనార్టీ నాయకులు యూసుఫ్, పగిడిపాటి పెద కోటిరెడ్డి , మాజీ ఎంపిపి కురాల మంగమ్మ, గడగోజు ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, కురాలకుల చినరామయ్య, కరుణాకర్‌రెడ్డి , మల్లేష్‌గౌడ్, సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి , ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## కృతాదార బోధనతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు: మర్ల చంద్రారెడ్డి

త్రిపురారం,ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త



దృశ్యం, శ్రావణంతో పాటు కృతాదార బోధనతో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని నిడమనూరు ఎంఎంపి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని స్టాన్‌ఫర్డ్ ఉన్నత పాఠశాలలో వేటా ఉమెన్‌ఎన్‌ఫవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ యూఎస్ఏ, ఎన్ఆర్ఐ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు బోధనకు ఉపయోగపడే రూ.5లక్షల విలువ టిఎల్‌ఎం మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేసేందుకు ప్రజాప్రతినిధులు ముందు రావడం అభినందనీయమన్నారు. విద్యా ప్రాజెక్ట్ ద్వారా పిల్లలకు నాణ్యమైన, ఉచిత విద్యనందిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు వారిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో పాఠశాల యాజమాన్యం కృషి హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ముజ్జా రామకృష్ణ, వ్యాపారవేత్త ముజ్జా శివరామయ్య, ఫెయిత్‌బంజారా నిర్వాహకులు హన్యానాయక్, శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగోస బీజేపీ భరోసాను విజయవంతం చేయాలి



**ఆలేరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
ప్రజాగోస బీజేపీ భరోసా శక్తి కేంద్రాల కార్నర్ సమావేశంను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాగాని హరీష్ శంకర్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్‌బీఐ బ్యాంక్ ఆవరణంలో జరిగే శక్తి కేంద్రాల కార్నర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం సభ స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి నంద కుమార్, పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ అద్యక్షులు బడుగు జహంగీర్, కౌన్సిలర్ సంగు భూపతి, జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన, కమిటీకారి కృష్ణ, ఐలి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికో విద్యార్థి ధరావత్ ప్రీతి మృతికి కారణమైన నిందితుడిని వెంటనే ఉరితీయాలి



**పెద్దవూర, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల అనస్తీసియా వైద్య విభాగం జూనియర్ పీజీ విద్యార్థిని ధరావత్ ప్రీతి మృతికి కారణమైన నిందితుడు మహ్మద్ సైఫ్‌ను వెంటనే ఉరితీయాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యాక్షులు రమావత్ సక్రునాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మండల కే ంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో గిరిజనులపై అత్యాచారం రోజురోజుకి పెరుగుతుందని తప్ప తగ్గడం లేదని అన్నారు. రా ష్ట్రంలో మహిళలు, విద్యార్థినిలు ఎక్కడ తిరిగే స్వేచ్ఛ స్వతంత్ర్య లేకుండా పోయిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గిరజన సంఘం రాష్ట్ర నాయకులు మేరావత్ మునినాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు నాగేశ్వర్‌రావునాయక్, సపావత్ శ్రీనునాయక్, రవినాయక్, వాలా నాయక్, శ్రీనునాయక్, బాబు నాయక్, జైలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఐడియల్ ఫ్యాక్టరీలో పేలుడు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**
ఫ్యాక్టరీలో గోడ నిర్మాణపనులకు డ్రిల్లింగ్ చేస్తుండగా పేలుడు సంభవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గోపలాయిపల్లి ఐడియల్ ఫ్యాక్టరీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపలాయిపల్లి శివారులోని ఐడియల్ ఫ్యాక్టరీ యొక్క ప్రహరీ గోడ నిర్మాణం నిమిత్తం కాంట్రాక్టు వర్క్ తసుకుని గోడ నిర్మించుటకు కంపెనీ నుండి సైట్ ఇంజనీర్ కోటగిరి సాయిలు గత 15 రోజులనుండి పనులను పర్యవేక్షిస్తూ నిర్వహిస్తున్నారు. కాగా ఉదయం 11 గంటల 45 నిమిషాల సమయంలో గోడ నిర్మాణము కోసం ప్రీకాస్ట్ ప్యానెల్ కొరకు డ్రిలింగ్ చేసేసమయంలో లేబర్ బండారు పరమేశ్‌తో మట్టిని తీయిస్తుండగా అకస్మాత్తుగా లక్కడ పేలుడు సంభవించింది. దీంతో అక్కడే ఉండి పనులను పర్యవేక్షిస్తున్న సైట్ ఇంమజనీరు కోటగిని సాయిలు , లేబర్ బండారు పరమేశ్‌లకు బలమైన రక్తగాయలు అయ్యాయి, డ్రిల్లింగ్ ట్రాక్టర్ డ్రైవర్ షేక్ సయ్యద్‌కు కంట్లో మట్టి పడినది. సమాచారం అందుకున్న ఐడియల్ కంపెనీ యాజమాన్యం , రోబోటిక్ కంపెనీ సూపర్‌వైజర్ వెంకటరమణలు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సాయి సంజీవని ఆస్పత్రికి తరలించగా సైట్ ఇంజనీర్ కోటగిరి సాయిలు మృతి చెందగా డ్రైవర్ సయ్యద్ మరియు లేబర్ బండారు పరమేశ్‌లు పొందుతున్నారు. కాంట్రాక్టు తీసుకున్న రోబోటిక్ కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పబ్బ రాఘవేందర్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి చర్యలు తీసుకోనున్నట్లు నార్కట్‌పల్లి ఎస్సై బి.రామకృష్ణ తెలిపారు.

# ఉచిత అంబులెన్స్ సేవలు

## అభినందనీయం: ఎమ్మెల్యే

**చిట్యాల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగిన సమయంలో రహదారి పక్కన గల గ్రామాల్లో అనుకోని సంఘటనలు హార్ట్ ఎటాక్ ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు సమీపంలోని ఆసుపత్రికి చేర్చడానికి ఉచిత అంబులెన్స్ సేవలను అందించడం అభినందనీయమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. పట్టణంలో యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో హైద్రాబాద్ – విజయవాడ హైవేపై గుండ్రాంపల్లి, కట్టంగూర్ వద్ద ఏర్పాటు చేయనున్న ఉచిత అంబులెన్స్ సర్వీస్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సీఐ శివరాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, వెలిమినేడు సింగిల్‌విండో చైర్మన్ రుద్రారపు భిక్షం, నాయకులు వనమా వెంకటేశ్వర్లు, గుండెబోయిన సైదులు, షీలా సత్యనారాయణ, యశోద ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కెనరా బ్యాంకు కార్ లోన్ మేళా

**చిట్యాల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**



చిట్యాల కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో శుక్రవారం కార్ లోన్ మేళా నిర్వహించారు. కార్ లోన్ మేళా శిబిరాన్ని బ్యాంకు డిఎం సాయిప్రకాష్ ప్రారంభించారు. మేళాలో టాలా హుండాయ్ మారుతి, కియా కంపెనీలకు చెందిన షో రూమ్ నిరా ్వహకులు వాహనాలకు ఇచ్చే రుణ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు ద్వారా రుణాలను తక్కువ వడ్డీ రేట్లకే మంజూరు చేస్తామని, సరైన పత్రాలు ఉన్నట్లయితే ఖాతాదారులకు సత్వరమే రుణాలు అందజేస్తామన్నారు. విద్య, వ్యాపారం, గృహ, బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీ రేట్లకు కోట్లాది రూపాయల రుణాలను ఇప్పటికే మంజూరు చేశామన్నారు. ఖాతాదారుల ప్రయోజనమే తమ బ్యాంకు లక్ష్యమని వారే మా బ్యాంకుకు మూల స్తంభాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల బ్యాంకు మేనేజర్ వేమిరెడ్డి వరుణ్‌కుమార్‌రెడ్డి, సుష్మ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం పంపిణీ

**ఆలేరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రంలో కొల్లూరు గ్రామంలో కాన్రాజు ఇస్తారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి సహకారంతో, దశదినకర్మకు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షులు జనగాం శ్రీపాల్‌రెడ్డి, దశరథ, శంకరయ్య, బిక్షపతి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ సమావేశం

**ఆలేరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
ఆలేరు మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ సమావేశం శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు చర్చించి, అనంతరం సోమేశ్వర వెంచర్లు ఏర్పాటు, నీటి సరఫరా, విద్యుత్ దీపాలు బిల్లులో జనవరి 23 నుంచి మార్చి 23 వరకు సుమారు అంచనా 21 లక్షలు ఇతర పనుల ఖర్చు కొరకు సుమారు అంచనా 22 లక్షల రూపాయలతో చేపట్టుటకు తీర్మానించడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మారుతీ ప్రసాద్, వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి, కౌన్సిలర్ బేతి రాములు, రాయపురం నర్సింహులు, కందుల శ్రీకాంత్, గుత్తా సమంతకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలలో తెలంగాణ నెంబర్ వన్: పత్తి వెంకటేష్

**ఆలేరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**



దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలులో మొదటి స్థానంలో ఉందని టీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి, లారీ ఓనర్ అసోసియేషన్ గౌరవ అద్యక్షులు పత్తి వెంకటేశ్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో స్థానిక మిల్క్ సెంటర్ విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి దేశ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయక మోసం చేశారని విమర్శించారు. కేసీఆర్ సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, కంటి వెలుగు పథకం అద్భుతమని ముఖ్యమంత్రి కేజీ వాల్ కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే ఆలేరు నియోజకవర్గం ప్రజల కోసం సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందించడం ఎంతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బర్మా వెంకటేష్, బీబీనగర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**పెద్దవూర, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 23వ తేదీన రామంతపూర్, హైద్రాబాద్‌కు చెందిన బొల్లేపల్లి శ్రీహరి రాజు వయసు ్స 46సంవత్సరాలు అను అతను తన యొక్క మోటార్ సైకిల్‌పై హాలియా నుండి పెద్దవూర పరిధిలో లింగంపల్లి గ్రామం శివారులో తన తోట వద్దకు వెళ్తు రాత్రి 8.30గంటల సమయంలో లింగంపల్లి గ్రామం వద్ద అకస్మాత్తుగా రోడ్డు మీదికి బర్రె రావడంతో దానిని ఢీకొట్టి కిందపడగా తలకు, చేతులకు గాయాలు అయి చికిత్స నిమిత్తం హైద్రాబాద్, మలక్‌పేట యశోద ఆసుపత్రికి తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించడం జరిగింది. మృతుడి అన్న శ్రీనివాస్‌రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్టం చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

# కాంగ్రెస్ కోవర్టు చిట్టీల దందాలు, బిఆర్ఎస్‌పై విమర్శలా ?

### - కాంగ్రెస్ పార్టీ గాలి తీసిన కార్పొరేటర్ భాస్కర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ నాయకునిగా కొనసాగుతూ పార్టీకి కోవర్టుగా ఉంటూ పార్టీని సొంత పనులకు వినియోగించుకుంటూ అక్రమ చిట్టీల దందాలు నిర్వహించే వారు టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ నాయ కులను విమర్శిస్తారా అని రామగుండం మున్సిపల్ కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్ అన్నారు. శుక్రవారం ఆయన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారని, అందులో వారి అభియోగాలు ఛాలెంజ్‌గా తీసు కొని తమ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి కార్యక్ర మాలు చూపిస్తామని తేల్చి చెప్పారు. చవకబారు ఆరోపణలు మానుకోవాలని ఆయన సూచించారు. రామగుండం మున్సిపల్ ఏరియాలో గడిచిన పది సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి ప్రస్తుత ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హయాంలో జరిగిందని ఆయన పేర్కొన్నారు. మహంకాళి స్వామి స్వార్ధ పూరితంగా అనేక రాజకీయ అవసరాలకు పార్టీని ఉపయో గించు కుంటున్నారని ఆయన తెలిపారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్- బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోడేటి శంకర్ గౌడ్, పర్లపల్లి రవి, సాయి, దొమ్మేటి వాసు, బెంద్రం రాజిరెడ్డి, నారాయణదాసు మారుతి, మెతుకు దేవరాజు, వెంకన్న తదితరులున్నారు.

## పరుగు పందెం పోటీలకు ట్రినిటి సిబిఎస్ఈ విద్యార్థి ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలో నిర్వహించిన అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రోత్సహిస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు వారికి శిక్షణ అందస్తూ రాణించే విధంగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నమాల, వైస్ ప్రిన్సిపాల్ అపరాజిత, పిఈటి అజయ్, ఉపాధ్యాయులున్నారు.

## శ్రీపాద భవన్‌లో శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

రామగిరి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త



మండలంలోని సెంటీనరీకాలనీలో గల శ్రీపాద భవన్‌లో శ్రీనుబాబు జన్మదిన వేడుకల్ని యూత్ కాంగ్రేస్ ఆధ్వరంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీపాదట్రస్టు చైర్మెన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు జన్మదినంను పురస్కరించుకొని రామగిరి యూత్ కాంగ్రేస్ ఆధ్వర్యంలో కేకు కట్‌చేసి పలువురికి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు సేవలను మననం చేసుకుంటూ శ్రీపాదట్రస్టు చైర్మెన్‌గా కొనసాగుతూ దుద్దిళ్ళ శ్రీనుబాబు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రేస్ నాయకులు, ఓబిసీ, ఎస్సీ, ఐఎన్‌టీయూసీ ఓసిపి2 ఫిట్ సెక్రటరీ, తదితర నాయకులున్నారు.

## వివాహా వేడుకల్లో బోయినపల్లి వినోద్‌కుమార్, చల్మెడ రాజేశ్వర్‌రావు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని ఊటూరు ప్రాథమిక సహకారసంఘం అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి కూతురు శ్రీనిధిఅభిలాష్ వివాహం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. వివాహ వేడుకల్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్, కరీంనగర్ డెయిరి చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు, రాష్ట్ర సాంస్కృతిక సారధిచైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్, రోడ్డ పృథ్వీరాజ్, సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీష్, అశోక్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నెల్లి శంకర్, ఎర్ర మల్లయ్య, జనతా ఓదయ్య, శాతరాజు యాదగిరి పాల్గొన్నారు.

## మానకొండూర్ యాదవసంఘం అధ్యక్షునిగా భాషబోయిన సంపత్‌యాదవ్

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సంఘం యాదవసంఘం అధ్య క్షునిగా భాషబోయిన సంపత్ యాదవ్ ఎన్నికైనట్లు తెలిపారు. మాన కొండూర్ కేంద్రంలో ప్రాథమిక గొర్రెల పెంపక దారుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. కార్యదర్శిగా ఊరడి మునిందర్‌యాదవ్, సంఘం సభ్యులుగా సంఘ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. భాషబోయిన ప్రదీప్‌యాదవ్, కొమ్ము రవియాదవ్, శ్రీకాంత్‌యాదవ్, రమేష్‌యాదవ్, చౌదరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతులకు నివాళ్ళుర్పించిన పుట్ట మధు

రామగిరి,ఫిబ్రవరి24,ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇద్దురు వేర్వేరు కారణాలతో మరణించారు. కాగా వారి ఇంటికి వేళ్ళి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసిన పుట్ట మధుకర్ నివాళ్ళుర్పించారు. వివరాల్లోకి వేళ్ళితే శుక్రవారం రామగిరి మండలంలో పర్యటించిన జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధు నాగేపల్లి గ్రామంకు చెందిన రామిని రమేష్, రత్నాపూర్(రాంనగర్) బండారి సరిత, ఇటీవలే వివిధ అనారోగ్యాల కారణాలతో మరణించారు. కాగా ఆయన మృతుల కటుంబాల సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి పుట్ట మధు నివాళ్ళుర్పించారు. ఆయన వేంట మాజీ ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్యనారాయణగౌడ్, ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, తదితరులున్నారు.

## మెడికో విద్యార్థి ప్రీతిది సూసైడ్ కాదు హత్యే

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



మెడికో విద్యార్థి ప్రీతిది సూసైడ్ కాదు హత్యే అని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదిర్శి రంజిత్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో రంజిత్ మాట్లాడుతూ ప్రభుత్వాలు యాంటీ రాగింగ్ చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రీతి విషయంలో చాలా అనుమానులు కలుగుచేస్తున్న అంశాలు ఎన్నో ఉన్నాయని అన్నారు. సైఫ్ నిందుతుడిని డాక్టర్ పట్టా రద్దు చేసి చట్ట ప్రకారం హత్య యత్నం కేసు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము, అరవింద్, జావేద్, అరుణ్, సంజీవ్, వేణు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐలో ఉచిత వైద్య శిబిరం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




పట్టణంలోని గాంధి చౌక్‌లో ని ఎస్‌బిఐ బ్యాంక్‌లో వినియోగదారులకు మెడికేర్ హస్పిటల్ వారి అద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం శుక్రవారం నిర్వహించారు. బ్యాంక్‌లోని కస్టమర్లలకు ఉచిత వైద్య పరిక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ వీరఅంజనేయులు మాట్లాడుతూ ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం ఎంతో సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందరప్రసాద్, పర్శరాములు, కిష్ణ యాదవ్, అమీర్‌ఖాన్, అంజనేయిలు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఆర్థికసాయంగా యూనిట్లు మంజూరు

ఓదెల, ప్రభాత వార్త:

ఆర్థిక సంవత్సరం 2022 - 2023 వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం కింద వికలాంగులు ఓదెల మండలంనకు 50వేల రూపాయల యూనిట్‌లను, రెండు లక్షల రూపాయల యూనిట్లు మంజూరు అయ్యాయని ఎంపిడివో తెలిపారు. కావున సదరం సర్టిఫికేట్ కలిగి అర్హత కలిగిన వికలాంగులు ఓబిఎమ్ఎమ్ఎస్ సైట్‌లో మీ సేవా కేంద్రం నందు దరఖాస్తూ చేసుకుని, ఆ ధరఖాస్తు ఫాంను మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సమర్పించాలని, దరఖాస్తు కు చివరి తేది 28వ తారీకు వరకు కలదని ఎంపిడివో తెలిపారు.

## గ్రామాలకు సీసీ రోడ్లతో మహార్దశ

### ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి శుక్రవారం రోజున భూమిపూజ చేసి కొబ్బరి కాయ కొట్టి పనుల్ని ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాలకు సీసీ రోడ్లతో మహార్దశ రాబోతుందని, ఇప్పటికే గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు పూర్తి కాబడి, సైడ్ డ్రైనేజీ నిర్మాణాలు కూడా శరవేగంగా సాగుతున్నాయని, తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీఠ వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మాధవి-తిరుపతి, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంటరమణారెడ్డి, ఉపసర్పంచ్ ఒంటెల కిషన్‌రెడ్డి, వార్డు సభ్యులు పింగిలి రాజిరెడ్డి, తుంగ రజిత, పైస లక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంజయ్య, సదానందం, రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే కెసిఆర్ ద్యేయం

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

*వేములపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ద్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన సాగుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దళితబంధు పథకం ఆర్థిక సహాయంతో వేములపల్లి మండల కేంద్రంలో లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న దైదా జాన్సన్ విక్కీ ఎలక్ట్రికల్, పుట్టల శంకర్ తేజ మినీ సూపర్ మారె ్కట్ అమరరావు తిరుమలేష్ హేమంత్ టెంట్ హౌస్, యూనిట్లను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో ప్రవేశపెట్టిన ప్రతి అభివృద్ధి సంక్షేమ పథకాలను మిర్యాలగూడ నియోజకవర్గానికి తీసుకుని వచ్చి అభివృద్ధి సంక్షేమరంగాల్లో ముందుకు వెళ్తుతున్నట్లుత తెలిపారు. గత పాలకుల హయాంలో ఏలాంటి అభివృద్ధికి నోచుకుని మి ర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలకు కోట్లాది రూపాయల నిధులు తీసుకుని వచ్చి అగ్గిపెట్టెల ఉన్నటు వంటి గ్రామాలను అద్దంలా తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. వేములపల్లి మండల కేంద్రంలో దళితబంధు పథకం కింద రాజకీయాలకు అతీతంగా 26మంది లబ్ధిదారులకు రూ.2కోట్ల60లక్షల ఆర్థిక సహాయం అందించి ఇటీవల రూ.1కోటితో గ్రామపంచాయతీలో సీసీరోడ్లు వేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, గ్రామ పంచాయతీ సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు రాజకీయాలను పక్కనపెట్టి ప్రతి క్షణం తీరిక లేకుండా ప్రజల సమస్యలు పరిష్కరించాలని పరితపించే మచ్చలేని మహానేత మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అండగా నిలిచి రాబోయే ఎన్నికల్లో అఖండ విజయం అందించి హ్యాట్రిక్ సాధించాలన్నారు.





ఈ కార్యక్రమంలో ఎంపిపి పుట్టల సునీత కృపయ్య, జడ్పీటిసి ఇరుగు మ ంగమ్మవెంకటయ్య, స్థానిక ఎంపిటిసి చలబట్ల చైతన్యప్రణీత్‌రెడ్డి, ఉపసర్పంచ్ అమిరెడ్డి పద్మశేఖర్‌రెడ్డి, ఉగ్గే మునీశ్వర్‌రావు, పిఏసిఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, మాలి శంకర్‌రెడ్డి, పుట్టల భాస్కర్, నగవెల్లి శంకర్, కట్టా మల్లేష్‌గౌడ్, మజ్జిగపు సుధాకర్‌రెడ్డి, కాట్రగడ్డ రాజగోపాల్‌రావు, గౌరు శ్రీనివాస్, పిండి సతీష్‌రెడ్డి, మజ్జవపు శ్యాంసుందర్‌రెడ్డి, చెర్కుపల్లి సుమన్, రెమిడాల పరుశరాములు, పుట్టల సందీప్, ఇన్‌చార్జీ ఎంపిడిఓ సంగీత, గ్రామపంచాయతీ కార్యదర్శి గజగంటి శ్రవణ్‌కుమార్, బిల్‌కలెక్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా జాబ్‌మేళా

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త*



నియోజకవర్గంలోని యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి తెలిపారు. మాట్లాడారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో పదవ తరగతి నుండి పిజి వరకు చదివి ఎలాంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేని నిరుద్యోగ యువత కోసం నేడు జాబ్‌మేళాను నిర్వహిస్తున్నటు తెలిపారు. ఈ మేళాలో 18 రంగాలకు చెందిన కంపెనీలు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఐటి, నాన్ ఐటి, టెక్నికల్, ఫార్మా, సెక్యూరిటీ ఉద్యోగానికి కావాల్సిన విద్యార్హతలను బట్టి ఒక అభ్యర్థి ఏ కంపెనీలలో చేయడానికి ఇష్టపడితే ఆ కంపెనీలో చేరేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్హతలు లేని వారు కూడా ఈ మేళాకు హాజరై తమకు వచ్చిన నైపుణ్యం కలిగిన ఉద్యోగాలను ఎంచుకునే అవకాశం ఉందన్నారు. మేళాలో వికలాంగులు, మూగ, చెవిటి అభ్యర్థులు, ట్రాన్స్ జెండర్లకు కూడా అకాశం ఉ ందన్నారు. ఈ ఉద్యోగ నియామకాలలో ఎలాంటి పైరవీలకు అవకాశం లేకుండా పారదర్శకంగా జరుగుతాయన్నారు. నేటి వరకు ఆన్‌లైన్ 5500 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఁ కంపెనీల హెచ్‌ఆర్‌లు రాంకళ్యాణ్, మన్మోహన్, సత్యలేఖ, సఫ్రాన్, దిలీప్, కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు, నాయుకలు తిపిరిశెట్టి రాజు, బొలిశెట్టి కృష్ణయ్య, రామినేని సత్యనారాయణ, చిలకా రమేష్‌లు పాల్గొన్నారు.

# ఏనిమిదేళ్లు గడిచిపోతున్న అందని రేషన్ కార్డులు

## కీ రిజిస్టర్ అధారంగానే నిత్యావసర సరుకుల పంపిణీ
## ఉమ్మడి అంధ్రప్రదేశ్ రేషన్ కార్డులే నేటికీ చెల్లుబాటు
## రేషన్‌బియ్యం పంపిణికే పరిమితమవుతున్న రేషన్‌షాపులు

*గుండాల,షిబ్రవరి 23ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఏనిమిదేళ్లు గడిచిపోతున్నా యథాతతంగానే ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లో జారీ చేసిన రేషన్ కార్డులే నేటికీ లబ్దిదారులు వినియోగించుకోకతప్పడంలేదు. ఉమ్మడి అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామాల వారిగా ఐరీష్‌కేంద్రాలు ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులు కలిగిన ఫోటో వివరాలతో రేషన్ కార్డులు జారీ చేసి నిత్యావసర సరుకుల పంపిణీకి శ్రీకారం చుట్టారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఏళ్లుగడిచిపోతున్న నేటికీ కీ రిజిస్టర్ అధారంగానే నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నారు. రేషన్ సరుకులను పొందుతున్న లబ్దిదారులకు కుటుంబ సభ్యుల వివరాలు కలిగిన ఫోటోలతో కూడిన రేషన్ కార్డులు జారీకి అధికారులు చర్యలుతీసుకోవడంలేదు. .ప్రస్తుతం కీ రిజిస్టర్ అధారంగానే నిత్యావసర సరుకుల పంపిణీ చేస్తున్న ఉమ్మడి అంధ్రప్రదేశ్ రేషన్ కార్డుల జారీ భాగంగా సేకరించిన ఐరీష్,వేలిముద్రల అదారంగానే బయోమెట్రిక్ అధారంగా ప్రతినెల రేషన్ షాపుల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్నారు. కాగా ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లో జారీ చేసిన రేషన్‌కార్డుల్లో నమోదు అయిన కుటుంబ సభ్యుల్లో ఒక్కరు వెళ్లి బయోమెట్రిక్ మిషన్‌లో వేలి ముద్రలు పెట్టినా సరిపోతుండడంతో ఎటువంటి సమస్యలు తలెత్తడంలేదు. అదే కొత్తగా మీ సేవా కేంద్రాల ద్వారా రేషన్‌కార్డులు పొందిన లబ్దిదారులకు మాత్రం కుటుంబ సభ్యుల ఫోటోలతో కూడిన కార్డుల జారీకి అధికారులు మొగ్గు చూపడడంలేదు. రేషరేషన్ కార్డుల ద్వారా ఎటువంటి ప్రయోజనం పొందాలన్న నేటికి ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లో జారీ చేసిన రేషన్ కార్డులే నేటికీ చెల్లుబాటు అవుతుండడం విశేషం. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రస్తుతం 515 రేషన్‌షాపుల ద్వారా వ్యాప్తంగా 6లక్షల 62వేల187మంది లబ్దిదారులకు రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్నారు.ఉమ్మడి అద్రప్రదేశ్‌లో రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్దిదారునికి రూ.185లకే 9 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ జరిగేది.దారిద్ర్యపు రేఖకు దిగున ఉన్నవారందరికి ప్రతి నెల నిత్యావసర సరుకులను అందించాలనే లక్ష్యంతో ప్రభువ్వత్వ నిర్వహిస్తున్న చౌకదుకాణాలు ప్రస్తుతం కేవలం బియ్యం పంపిణీకే పరిమితమవుతున్నాయి. ఇదిలా ఉండగా ప్రత్యేక రాష్ట్రంఏర్పడి ఎనిమిదేళ్లు గడిచిపోతున్న తెలంగాణ రాజముద్రతో నూతన కార్డులను ప్రభుత్వం జారీచేయకపోవడం వెనుక ఉన్నఅంతర్యం ఏమిటని పలువురు లబ్దిదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన సబంధిత అధికారులు స్పందించి అర్హులయిన లబ్దిదారులందరికి నూతనంగా రేషన్‌కార్డులను జారీ చేయడంతో పాటు రేషన్ షాపుల్లో గత పాలకుల తరహాలో నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని లబ్దిదారులు కోరుతున్నారు.



వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్గొండ జిల్లా :
నల్గొండ, నల్గొండ రూరల్,
నల్గొండ క్రైం, మునుగోడు,
మునుగోడు రూరల్.
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364